తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
14 ఆగస్టు 2025
పేజీలు : 08

# వరద ముంపు ప్రాంతాల్లో అప్రమత్తం



## భారీ వర్షాలకు కుప్పకూలిన పూరి గుడిసె

- రెండు రోజులుగా బాత్రూంలో కాలం గడుపుతున్న బాధితుడు

**మంగపేట ఆగస్ట్ 13 (జనంసాక్షి) :** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని కొత్తూరు మొట్లగూడెం పంచాయతీ పరిధిలోని బొమ్మాయిగూడెం చెందిన కొమరం సారయ్య గడ్డి గుడిసె కుప్పకూలింది. దీంతో రాత్రికి రాత్రి ఇంటి సమీపంలోని బాత్రూంలోకి చేరిన సారయ్య వర్షంలోనే భయం భయంగా బాత్రూంలో గడిపినట్లు తెలిపాడు. కుండపోతగా కురుస్తున్న వర్షానికి గ్రామంలోని గిరిజనులు ఎవరూ బయటకు రాకపోవడంతో చేసేదేమిలేక రెండు రోజులుగా బాత్రూంలోనే వెంట తెచ్చుకున్న కొంత వంట సామాగ్రి, బట్టలు, బద్రపరుచుకొనీ ధీనా స్థితిలో కూర్చుని గడిపినట్లు తెలిపాడు. మిగతా 12లో..

- కారణాలను అన్వేషించిన కలెక్టర్, ఎమ్మెల్యే ,మేయర్, కమిషనర్...
- భద్రకాళి బండ్ వెనక వైపు నీటి ప్రవాహ తీరు పరిశీలించిన...
- మర్వాడి భవన్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం లో వరద బాధితులను పరామర్శించిన మేయర్, కలెక్టర్, ఎమ్మెల్యే, కమిషనర్ ..
- భారీ వర్షాల నేపథ్యం లో అధికారులు, ప్రజలు అప్రమత్తం గా ఉండాలి



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 13 ( జనంసాక్షి):** వరంగల్ నగరంలో కుండా పోతాగ కురిసిన వర్షానికి జిల్లా అధికార యంత్రాంగం పరిశీలించి భారీ వర్షాల నేపధ్యంలో పరిసరాలు పరిశీలించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేస్తున్నారు. బుధవారం ఉదయం నుండి నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలసి భద్రకాళి బండ్ వెనక వైపు నీటి ప్రవాహ తీరు, పరిశీలన తో పాటు బల్దియా పరిధి 14 వ డివిజన్ బాలాజీ నగర్ 100 ఫీట్ల రోడ్, పోతన రోడ్ లో గల మర్వాడి భవన్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం, చింతల్ మైసమ్మ గుడి వద్ద డ్రైన్ వాటర్ పనులను పరిశీలించి సమర్ధవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు పోతన రోడ్ లో గల మర్వాడి భవన్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం లో వరద బాధితులను పరామర్శించి భోజన వసతులు అందుతున్నాయా అని అడిగి తెలుసుకుని బాధితులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను సూచించారు. అనంతరం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఎస్ ఆర్ నగర్ 100 ఫీట్ల రోడ్ ప్రాంతం లో కురిసిన అకాల వర్షానికి వర్షపు నీళ్ళు ఇళ్లల్లోకి చేరి అలాగే నాలాలు పూర్తిగా జలమయమై సందర్భంగా మేయర్, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి కచ్చా నాలా తీస్తున్న ప్రాంతాలను పరిశీలించి, నీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో జేసిబిలతో తక్షణమే కచ్చా నాలాలు తీసి వరద నీరు వెళ్లేలా చూడాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ నగరంలో ముంపు నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వరంగల్ నగరం లోని సుమారు 30 కు పైగా ముంపునకు గురైన ప్రాంతాలు నిర్వాసితుల కోసం ముందస్తుగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారిని సురక్షితం గా తరలించి ఆయా కేంద్రాల్లో వారికి మంచి నీరు, ఆహారం, దుప్పట్లు అందజేస్తున్నామని ప్రస్తుతం మిగతా 12లో..

## లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు

- భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలో కలెక్టర్ పర్యటన.



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 13 (జనంసాక్షి) :** రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలలో కుంటలు,చెరువులు నిండు కుండలను తలపిస్తున్నాయి.కొన్ని చెరువుల బ్యాక్ వాటర్‌తో లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సందర్శించి లోతట్టు ప్రాంతాల ప్రజలను సిబ్బందితో పునరావాస కేంద్రాలకు తరలించారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో బుధవారం నాడు మంచిర్యాల జిల్లాలో లోతట్టు ప్రాంతాల ప్రజల రక్షణకు అధికార యంత్రాంగం అప్రమత్తత చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. పలు లోతట్టు, వరద ప్రభావితం ప్రాంతాలు, దెబ్బతిన్న రహదారులు, వంతెనలు, కల్వర్టులు, చెరువులు కుంటల వద్ద వరద పరిస్థితులను పరిశీలించారు. ప్రస్తుతం నెలకొన్న వర్ష పరిస్థితులలో ప్రజల శ్రేయస్సు దృష్ట్యా అధికార యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా రక్షణ కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యం, తక్షణ సహాయం కొరకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నంబర్ 08736- 250501 ఏర్పాటు చేసి 24 గంటలు తక్షణ సహాయ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి రక్షణ చర్యలు చేపడుతుందని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. రైతులు పొలాలలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, వంతెనలు, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నదుల వద్దకు ఎవరు వెళ్లకూడదని తెలిపారు. ప్రజలు అత్యవసరం అయినప్పుడు మాత్రమే బయటకు రావాలని, జిల్లాలో జరిగే ఘటనలు, వరద నీటి సమాచారం తక్షణమే కంట్రోల్ రూమ్ కు అందించాలని, ప్రజల సంక్షేమం కోసం చర్యలు తీసుకునేందుకు వీలవుతుందని తెలిపారు. తాండూర్ మండల కేంద్రంలోని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద పరిస్థితిని పరిశీలించి ప్రజలు అటువైపుగా రాకుండా పోలీస్, రెవెన్యూ, గ్రామపంచాయతీ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించి తక్షణమే భారీ కేడ్లు ఏర్పాటు చేయించారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని రామ్ నగర్ ప్రాంతంలో రోడ్లపై నుండి వరద నీరు ప్రవహించడాన్ని పరిశీలించి వెంటనే నీటిని తొలగించేలా అధికారులను ఆదేశించి చర్యలు చేపట్టారు. మిగతా 12లో..



## తీజ్‌ను జాతీయ పండుగగా గుర్తించేందుకు కృషి

- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

**మహబూబాబాద్ ప్రతినిధి, ఆగస్టు13 (జనం సాక్షి):** తీజ్ పండుగ విశిష్టత దేశవ్యాప్తంగా ఉన్న బంజారాలు ఎంతో పవిత్రంగా జరుపుకుంటారని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా గుడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తీజ్ ఉత్సహంలో ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రు నాయక్ జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'తీజ్' అంటే హరియాలి, పచ్చదనం నిండుదనం, అష్టైశ్వర్యాలకు మూలం శుభాలకు శుభసూచకం అని అర్థం. శివపార్వతుల పౌరాణిక గాథతో ఈ పండుగకు ఆది. హిమాలయాలలో ఘోర తపస్సు చేస్తున్న శివుడి దృష్టిని ఆకర్షించ డానికి పార్వతి దేవి కూడా తపస్సుకు ఉపక్రమించి, వ్రత ప్రభావం ద్వారా పార్వతి దేవి చివరికి శివుని భర్తగా పొందింది. ఆ దినాన్ని ఉత్తర భారత దేశంలో కొంత భాగం, నేపాలల్ మరియు దక్షిణ భాగంలో ముఖ్యంగా వివిధ పేర్లతో పిలవబడుతున్న బంజారాల పూర్వీకుల నుండి తీజ్ దివస్ గా ఈ పండుగను 9 రోజులపాటు భక్తి, శ్రద్ధ, మిగతా 12లో..

## సోలార్ సిసి కెమెరాలను ఏర్పాటు చేసిన ఎస్సై రవికుమార్



గంగారం ఆగష్టు 13 (జనంసాక్షి): గంగారం మండలం పెద్దఎల్లాపూర్ గ్రామంలో గ్రామస్తుల సహకారంతో సోలార్ సిసి టీవీని ఏర్పాటుచేసిన గంగారం ఎస్సై రవికుమార్ ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గంగారం మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కావడం ఎక్కడ జరిగే ప్రమాదాలను, దొంగతనాలు, ఇంకా ఇతర సంఘటనలు జరిగిన సిసి కెమెరాలతో త్వరిత గతిన సమస్యలను పరిష్కరించవచ్చని అదేవిధంగా ప్రతి గ్రామం నందు దేవలయాల్లో, ప్రార్ధన మందిరాల్లో, గ్రామ కూడలి వద్ద ,సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని తద్వారా అవాంఛనీయ సంఘటనలు మరియు ప్రమాదాలు నివారించడానికి సీసీ కెమెరాలు దోహదపడతాయని తెలిపారు, ఈ సందర్భంగా పెద్దఎల్లాపూర్ గ్రామంలో సోలార్ సిసి కెమెరాలు ఏర్పాటు చేసిన పెద్దఎల్లాపూర్ ట్రాక్టర్ యూనియన్ సభ్యుల దాతలను ఎస్సై అభినందించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాత్నాల ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్ ఎస్పీ



ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి): జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు కలిసి స్థానిక సత్నాల ప్రాజెక్టును పరిశీలించారు. ప్రాజెక్టు నీటిమట్టం గురించి అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు . ముందస్తు చర్యల్లో భాగంగా ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రాకుండా ఉండాలని విజ్ఞప్తి చేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా ఉండాలని అదేవిధంగా ప్రజలు పర్యాటకులు జలపాతాల వద్దకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. వాగులు కల్వర్టుల పై నుండి ప్రవహించే ప్రాంతాలలో ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు పర్యవేక్షించడం జరుగుతుందని దాటకుండా ఉండాలని తెలిపారు.

## విజయగణపతి ఆలయంలో శత చండీయాగ యజ్ఞాలు



రామకృష్ణాపూర్, ఆగష్టు 13 (జనంసాక్షి): పట్టణంలోని విజయగణపతి దేవాలయంలో మహా చండీ యాగం, యజ్ఞాలు మొదలు కానున్నట్లు ఆలయకమిటీ నిర్వాహకులు తెలిపారు. స్థానిక ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యాగాలు, యజ్ఞాలు, పూజల వివరాలను గురుస్వామి కృష్ణమూర్తి వెల్లడించారు. 14 వ తేదీన గణపతి పూజ, 15 తేదీన అభిషేకం, 16,17వ తేదీలలో నవగ్రహ హెూమములు, చండీయాగం, ఇతరనిత్య హెూమ ములు నిర్వహించబడునని పేర్కొన్నారు. 18 వ తేదీన యంత్ర ప్రతిష్ఠాపనతో పాటు ఆలయ ధ్వజ స్తంభమును పున: నిర్మించడం జరుతుందని తెలియ జేశారు. పట్టణంలోని భక్తులు ఈ హెూమ యజ్ఞాలలో పాలుపంచుకోవడమే కాకుండా ఐదు రోజులపాటు జరిగే విశిష్ట పూజ మహెూత్సవంలో పాల్గొని విజయగణపతి స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. అనంతరం హెూమ యజ్ఞాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను కమిటి సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభల పోస్టర్ల విడుదల



బెల్లంపల్లి, ఆగష్టు 13, (జనంసాక్షి): సిపిఐ రాష్ట్ర మహాసభల పోస్టర్లను బుధవారం సిపిఐ కార్యాలయంలో విడుదల చేశారు. ఈసందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిప్ప నర్సయ్య మాట్లాడుతూ భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాల సుదీర్ఘకాలంలో ఈదేశ స్వాతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిందని అన్నారు. ఎన్నో పోరాటాలు జరిపి పీడిత ప్రజల, కార్మికుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర సిపిఐ పార్టీదే అన్నారు. ప్రైవేటు రంగ బ్యాంకులను జాతీయం చేయడంలో, ప్రజలకు జీవించే హక్కు కోసం ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడంలో సిపిఐ పార్టీది ముఖ్యపాత్ర అన్నారు. తెలంగాణలో నైజాం నవాబుకు, పెత్తందారు వ్యవస్థకు , దొరల నిరంకు శత్వానికి వ్యతిరేకంగా, దున్నేవాడికే భూమి ఉండాలని మహెూన్నతమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వహించి లక్షలాది ఎకరాల భూమిని ప్రజలకు పంచిపెట్టిన చరిత్ర సిపిఐకు ఉన్నదని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వేలాది మంది కమ్యూనిస్టులు నెలకొరిగినారని, ఇంతటి మహెూన్నతమైన చరిత్ర కలిగిన తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ నాలుగవ రాష్ట్ర మహాసభలను మేడ్చల్ జిల్లాలోని కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం లో జరుపుకోవడం జరుగుతుందని, ఈ మహాసభలను విజయవంతం చేయా లని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బికెఎంయు జాతీయ కౌన్సిల్ సభ్యులు అక్కపెల్లి బాబు, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు డిఆర్ శ్రీధర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొంగల రాజేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జాడి పోచం, పట్టణ కార్యవర్గ సభ్యుడు బొంకూర్ రాంచందర్, గుండా ప్రశాంత్, నాయకులు ఇనుముల రాయమల్లు, లింగంపల్లి లింగయ్య, రామగిరి వెంకటి, అవునూరి రాజు పాల్గొన్నారు.

# రేజంగ్ల రాజ్ కలశ యాత్రను జయప్రదం చేయండి

- యాదవ సంఘం జిల్లా నాయకులు పెదకాసు కుమారస్వామి



గూడూరు,ఆగష్టు13(జనంసాక్షి): రేజంగ్ల రాజ్ కలశ యాత్రను నేడు గూడూరు మండలానికి చేరుకుంటున్న సందర్భంగా మండల యాదవ కుల భాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ యాదవ సంఘం జిల్లా నాయకులు పెదకాసు కుమారస్వామి అన్నారు.బుధవారం గూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన యాదవ ప్రతినిధుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అఖిల భారత యాదవ రేజంగ్ల రాజ్ కలశ యాత్ర 2025 ఏప్రిల్ 13న,బీహార్ రాష్ట్రంలోని సారన్ జిల్లాలో ప్రారంభమైందని,ఈ యాత్ర 1962 సంవత్సరంలో భారత్,చైనా,మధ్య జరిగిన యుద్ధంలో హర్యానా రాష్ట్రంలోని ఆయుర్వాల్ ప్రాంతానికి చెందిన 114 మంది యాదవ జవానులు మరణించడం జరిగిందని అన్నారు.శౌర్య యోధులను స్మరించుకుంటూ సాగే ఈ యాత్ర ఝార్ఖండ్,పశ్చిమబెంగాల్,ఛత్తీస్ ఘడ్, ఒడిశా,ఆంధ్రప్రదేశ్, తమిళనాడు,కేరళ,పుదుచ్చేరి, కర్ణాటక,రాయచూరు,జిల్లాల మీదుగా తెలంగాణ రాష్ట్రంలోని గద్వాల జిల్లాలోకి ప్రవేశించి,ఉమ్మడి వరంగల్ జిల్లాకు నేడు చేరుకొని సాయంత్రం మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని అన్నారు.అనంతరం సాయంత్రం 6 గంటలకు గూడూరు మండల కేంద్రానికి చేరుకుంటున్న సందర్భంగా మండలంలోని యాదవ కుల భాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.అనంతరం నర్సంపేట మీదుగా వరంగల్ కు చేరుకుంటుందని,ఈ యాత్ర నవంబర్ 18న,ఢిల్లీలోని జంతర్ మంతర్ నిర్వహించే భారీ బహిరంగ సభతో ఈ యాత్ర ముగుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేకల రవీందర్,నూకల సురేందర్,బత్తుల లక్ష్మణ్,నూకల ఉపేందర్,ఆవులపైడి, గుండెబోయిన సాంబయ్య, పాల్గొన్నారు.

## సక్రామ్ పవార్ దంపతులను ఘనంగా సన్మానించిన ఏపూరు జీపీ ఉద్యోగులు



గూడూరు,ఆగష్టు13 (జనంసాక్షి): ఇటీవల పదవి విరమణ పొందిన ఏపూరు గ్రామానికి చెందిన వాంకుడోత్ సక్రామ్ పవార్ దంపతులను ఏపూరు గ్రామ పంచాయతీ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.అడవి పల్లె నుండి,రహదారి సౌకర్యం లేని పేదరిక పరిస్థితుల నుంచి స్ఫూర్తిదాయక జీవన యాత్ర మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం,ఏపూర్ గ్రామానికి చెందిన వాంకుడోతు సక్రామ్ పవార్ సాధారణ కుటుంబంలో జన్మించి,అసాధారణ ప్రతిభ, పట్టుదల, నిజాయితీతో జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన స్ఫూర్తిదాయక వ్యక్తి. పేదరికం, సౌకర్యాల లేమి మధ్య,అడవులు దాటి పాఠశాలకు వెళ్ళిన కష్టమైన బాల్యం నుండి ,గ్రామం నుండి తొలి ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తింపు పొందారు.విద్యాపట్ల నిబద్ధతతో,ఉద్యోగం చేస్తూనే బీ.ఈ (ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్) పూర్తి చేసి,ఇండియన్ ఎయిర్లైన్స్,తరువాత ఎయిర్ ఇండియాలో ఏజీఎం (ఏవియేషన్) హెూదా వరకు ఎదిగారు.తన విజయాలతో గ్రామానికి గౌరవం తీసుకువచ్చి, యువతకు మార్గదర్శకంగా నిలిచిన ఆయన,జూన్ 30న,పదవీ విరమణ పొందిన సందర్భంగా ఏపూర్ గ్రామ పంచాయతి పరిధి ఉద్యోగులు ఆయనకు అభినందన సన్మాన పత్రం అందజేసి సత్కరించారు.ఏపూర్ గ్రామ పంచాయతి పరిధి ఉద్యోగులు,గ్రామ ప్రజలు,కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని,సక్రామ్ సేవా ప్రస్థానం,కృషి,గ్రామానికి అందించిన గౌరవాన్ని కొనియాడారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



ఖానాపూర్ ఆగష్టు 13 (జనంసాక్షి): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మస్కాపురం మీద పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేందర్ అన్నారు. బుధవారం పాఠశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రకృతిలో సమతౌల్యం లోపించడంతో అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు నెలకొంటున్నాయని అన్నారు. ఈ రోజు ఉదయం తమ తల్లి తో కలసి మొక్కలు నాటిన 15 మంది విద్యార్థుల వివరాలను కేంద్రప్రభుత్వ ఆధీనంలోని పోర్టల్లో నమోదు చేసి ఫోటోతో కూడిన ప్రభుత్వ ధృవీకరణ పత్రాలను విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో తొంటి శంకర్, కుర్ర శేఖర్, జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య, షేక్ ఇమ్రాన్, రాపర్తి కిషన్ ప్రసాద్, సయ్యద్ ఫరాజ్, గడప దీప్తి, బాదోల్ల రవి కుమార్, దోగ్గాండ్ లక్ష్మణ్ రావు, మేకల చందన, షఫీ, విజయకుమార్, నామాల సురేష్, రాజేందర్, వినోద్ రాజ్, రాజ్ శ్రీనివాస్, జ్యోతి, పుప్పాల స్వప్న, రమేష్, సృజన, గంగాధర్, ఝాన్సీరాణి, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తున్న ఒకరి అరెస్టు

• మరో ఇద్దరు పరారి



**బెల్లంపల్లి, ఆగష్టు 13, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం బొప్పారం అటవీ ప్రాంతంలో గంజాయి సేవిస్తున్న ఒకరిని పట్టుకొని అరెస్టు చేశామని, మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు నెన్నెల ఎస్సైకే ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం నెన్నెల బొప్పారం సమీపంలోని అటవీ ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు గంజాయి సేవిస్తు న్నారనే నమ్మద గిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లగా ముగ్గురు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించగా ఒకరు దొరికారని ఇద్దరు పారిపో యారని వివరించారు. పట్టుకున్న యువకుడు మంచిర్యాల గద్దెరాగడి ప్రాంతానికి చెందిన పాల్తెపు ప్రణయ్, ఐటిఐ రెండవ సంవత్సరం విద్యార్థి అని తెలిసిందన్నారు. పారిపోయిన వ్యక్తులు నెన్నెల మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన పోతురాజుల ఆకాష్, గొల్లపల్లి గ్రామానికి చెందిన సల్లూరి పేతృగా గుర్తించినట్లు తెలిపారు. కాగా పట్టుకున్న ప్రణయ్ వద్ద కిలోన్నర గంజాయి, పల్సర్ బైక్,సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఈసందర్భంగా ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ నిషేధిత గంజాయి, డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాలను సేవించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సమాచార హక్కు దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

• జిల్లా కలెక్టర్



**నిర్మల్ బ్యూరో, ఆగస్టు12(జనంసాక్షి):** సమాచార హక్కు చట్టం కింద వచ్చిన దరఖాస్తులన్నింటిని వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రాష్ట్ర సమాచార కమిషన్ బృందం పర్యటన నేపథ్యంలో శాఖల వారీగా ఇప్పటివరకు నమోదైన దరఖాస్తులు, వాటి పరిష్కారం, పెండింగ్ కేసులు అంశాలను పరిశీలించాలని సూచించారు.ఈ సమావేశంలో అదన పు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, ఆగష్టు 13, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదా నం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంబించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు 353వ సారి పేరు తెలపడానికి ఇష్టపడని గుప్తదాత సహకారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒకపూట ఆకలి తీర్చేం దుకు అన్నదాన కార్యక్రమం నిర్వహి ంచామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమ ం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కోశాధికారి కోడిపెల్లి గిరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు సాయికృష్ణ, నిచ్చకోలా సాయి ఈశ్వర్ పాల్గొన్నారు.

## మాదకద్రవ్యా రహిత సమాజంగా తీర్చిదిద్దాలి



**సారంగాపూర్,ఆగస్టు13(జనంసాక్షి):** సారంగాపూర్ మార్కెట్ కమిటీ పాలకవర్గం మాదక ద్రవ్య రహిత దినోత్సవ సందర్భంగా మాదకద్రవ్య రహిత సమాజంను మార్చాలి అని ప్రతిజ్ఞ చేసి పాలకవర్గం పిలుని చ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి దూందా నాయక్, వైస్ చైర్మన్ శంకర్ రెడ్డి,పాలక వర్గా డైరెక్టర్లు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల అలవాటుతో సర్వం కోల్పోతాం

• ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి



**భూపాలపల్లి, ఆగస్టు 13 (జనంసాక్షి):** మత్తు పదార్థాలు నిరోధించాలని ఉద్దేశంతో నోటుడ్రగ్స్ యెస్ టు లైఫ్ అనే నినాదంతో మాదక ద్రవ్య నిరోధంలో అందరూ పాలు పంచుకోవాలి అనీ భూపాలపల్లి ఏరియా 8 ఇంక్లైన్ భూగర్భ గని నందు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ . మత్తు పదార్థాలు మన శరీరాన్ని, మనసును నాశనం చేస్తూ, మొదట సరదాగా అలవాటై జీవితాన్ని నాశనం చేస్తుంది అనీ ఆర్థికంగా కుటుం బాన్ని వీధిన పాలు చేస్తే సంఘంలో గౌరవ మర్యాదలు కోల్పోతూ జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తుంది అన్నారు. ఒక్కసారి అలవాటు పడితే బయట పడటం చాలా కష్టం. అందుకే మొదటి దశలోనే అవగాహన కలిగి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. మనం "నో టు డ్రగ్స్ యెస్ టు లైఫ్" అనే నినాదా న్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారు లు కవింద్ర, జ్యోతి,మాల ఎర్రన్న, రాజేశ్వర్, కావూరి మారుతి ,మురళీ మోహన్, యూనియన్ నాయకుల మోటపలుకుల రమేష్, మధుకర్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

# దాతల సహకారం మరువలేనిది పెనక సత్యనారాయణ

• పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు 15 వేల రూపాయలు వితరణ

**మంగపేట ఆగస్ట్13(జనంసాక్షి):** మండలంలో తిమ్మంపేట జెడ్పి పాఠశాలకు చెందిన పూర్వవిద్యార్థులు పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటుపై 15 వేల రూపాయలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెనక సత్యనారాయణ కు అందజేశారు. తాము చదువుకున్న పాఠశాలలో సాయంత్రం వేళల్లో ఆకతాయిల వ్యవహారాలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయని అలాంటి వారిని అడ్డుకట్ట వేయడానికి పాఠశాలలో భద్రతాపరంగా అనునిత్యం సేవలు అందించే నిఘా నేత్రాలు (సిసి కెమెరాలు) ఏర్పాటుకు తాము ముందుకు వచ్చామని వారు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెనక సత్యనా రాయణ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా ముందుకు వచ్చి వారు అందిుంచే సహాయ సహకారాలు మరువలేనివని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తిమ్మంపేట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి నాలి రాంబాబు, పంచాయతీ కార్యదర్శి సాంబమూర్తి, దాతలు చిన్నపల్లి రాంబాబు, బసారకాని హరికృష్ణ, దంతెనపల్లి నరేందర్, గాదె శ్రీనివాస్, బసారకాని నాగార్జున, కల్తీ మధు, మైప లాలయ్య, రామచందర్, రాజశేఖర్, నాగేశ్వరరావు, కిరణ్, బుర్రయ్య,జయరాజ్,రాజయ్య,నరసింహారావు,తిరుపతి, అశోక్, సతీష్‌లు పాల్గొన్నారు.

## చిన్నారిని నిష్కని పరామర్శించిన

• సింగపురం ఇమ్మానీయేల్ రాజ్



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు13(జనంసాక్షి):** చిల్పూర్ మండలంలోని చిన్నపెండ్యాల ఎస్సీ కాలనీ చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జీడి కోర్నెల్ మనవరాలు చిన్నారి నిష్క జ్వరంతో హన్మకొండ లోని ఓ ప్రవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సింగపురం ఇందిరా తనయు డు,కాంగ్రెస్ యువ నాయకుడు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ హాస్పిటల్‌కి వెళ్లి చిన్నారి నిష్కాని పరామర్శించారు.చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై వారి బంధువు లతో మాట్లాడి తెలుసుకు న్నారు.వారికి మనో ధైర్యాన్ని కల్పించి, వైద్యులతో మాట్లాడి చిన్నారికి మెరుగైన వైద్యాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లూరి మౌనిక, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సింగపురం నాగయ్య, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ రడపాక రాజ్ కుమార్, ఘన్పూర్ మండల ఎంపీ టీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు సింగపురం దయాకర్, మండల ప్రధాన కార్యదర్శి నారగోని పద్మ, జాఫర్గడ్ మండల మాజీ జెడ్పీటిసి సదయ్య గౌడ్, ధర్మసాగర్ మండల కన్వీనర్ భిక్షపతి, చిల్పూరు మండల బీసీ సెల్ అధ్యక్షుడు కండ్లకోలు బాలరాజు,ధర్మసాగర్ మండ లయూత్ మాజీ అధ్యక్షుడు వికాస్ రెడ్డి, నాయకులు తాటికొండ సంపత్ ,సామెల్, రాజశేఖర్, ప్రతిష్ పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు దుస్తువుల పంపిణీ



**ఖానాపూర్ ఆగస్టు 13(జనంసాక్షి):** పట్టణంలోని విశ్వశాంతి గురుకుల విద్యాలయంలో 10 మంది అనాధ పిల్లలకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత ఆధ్వర్యంలో దుస్తువులను పంపిణీ చేశారు. బుధవారం క్లబ్ అధ్యక్షుడు లయన్ సాధుల వెంకటస్వామి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే నిరుపేద వృద్ధురాలు సూరారపు నర్సవ్వకు రెండు వేల రూపాయల విలువచేసే నిత్యవసర సరుకులతో పాటు ఒక వెయ్యి రూపాయల నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాహుల్ గైక్వాడ్ తో పాటు లైన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత కార్యదర్శి రాచమల్ల రాజశేఖర్, కోశాధికారి రామచందర్, డిసిలు పాలెపు సుదర్శన్, కారింగుల వెంకటేశ్వర్లు, విశ్వశాంతి గురుకుల విద్యాలయం డైరెక్టర్ గడపాలే సుభాష్, ప్రధానోపాధ్యాయురాలు సునీత, పాల్గొన్నారు.

# అవయువ దానానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులు



**బెల్లంపల్లి, ఆగష్టు 13,(జనంసాక్షి):** ప్రపంచ అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జనహిత సేవా సమితి సభ్యులు పాతకాల కుమార్ కుటుంబ సభ్యులు భార్య రేణుక, కుమారుడు ఆదిత్య వర్ధన్‌లు నేత్ర, అవయవ దానానికి అంగీకారం తెలిపారు. జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ వారికి డోనర్ కార్డ్స్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో సదశయా ఫౌండేషన్ సహకారంతో నేత్ర, అవయవ, శరీర దానం కోసం అవగాహన సదస్సులు నిర్వహించి జనహిత సభ్యులు, కుటుంబ సభ్యులు, ప్రజల నుంచి అంగీకార పత్రాలు స్వీకరించి ఐదు నేత్ర దాన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ప్రజలు అపోహలు వీడి మరణానంతరం వృధా అయ్యే నేత్ర, అవయవాలని దానం చేసి మరణించిన జీవించి ఇద్దరు అందుల జీవితాల్లో వెలుగులు నింపి మన కళ్ళ ద్వారా మరల ఈ ప్రపంచాన్ని చూసే మహత్తర అవకాశంను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేత్ర అవయవ దానం కొరకు ప్రజలు అపోహలు వీడి అధిక సంఖ్యలో ముందుకు రావాలని కోరారు.

# మాదకద్రవ్యాల జోలికి పోవద్దు

• జీవితాలను నాశనం చేసుకోవద్దు




**బెల్లంపల్లి, ఆగష్టు 13,(జనంసాక్షి):** జీవితాలను చిన్నాభిన్నం చేసే మాదకద్రవ్యాల జోలికి పోకూడదని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పిలుపునిచ్చారు. క్షణాల పాటు దొరికే ఆనందం కోసం వెంపర్లాడితే నిండు జీవితం బలవుతుందని గుర్తు చేశారు. బుధవారం కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు అధ్యాపకులతో కలిసి డ్రగ్స్‌ను నివారిద్దాం అంటూ సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేస్తూ డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్ళమని, మత్తు పదార్థాల జోలికి వెళ్లే వారిని కూడా అప్రమత్తం చేసి, అలాంటి విషయాలు సంబంధిత అధికారులకు తెలియజేసి డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేస్తామన్నారు. డ్రగ్సును నివారిద్దాం అంటూ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై చక్కటి వ్యాసాలు వ్రాశారు. ఉపన్యాసాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెస ర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నల్లబెల్లి, ఆగస్టు 13 (జనంసాక్షి):** భారీ వర్షాల కారణంగా మండల ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ ముప్పుకృష్ణ అన్నారు. గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నందున అత్యవసరమైతే తప్ప ఇంటి నుండి ఎవరు బయటకి రావద్దన్నారు. కరెంట్ స్తంభాలను తాగవద్దని తెలియజేశారు. ప్రమాదకర ప్రదేశాలకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. చెరువులు, కుంటల వద్ద చేపల వేటకు వెళ్ళకూడదని సూచిం చారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఎవరు ఉండరాదని సురక్షిత ప్రదేశా లకు వెళ్లాలని తెలియజేశారు. గ్రామాలలో అనుకోని ప్రమాదాలు ఎదురైతే వెంటనే గ్రామ పంచాయతీ కార్యదర్శి గాని, రెవెన్యూ సిబ్బందికి గాని సమాచారాన్ని అందించాలని సూచించారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 13 (జనంసాక్షి) :** బీజేపీ జనగామ జిల్లా పార్టీ ఆదేశాల మేరకు లింగల ఘనపురం మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ ని మండల అధ్యక్షుడు కొండబోయిన సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా మండల కన్వీనర్,భాజపా ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యు డు చౌదరపల్లి సతీష్, బీజేవైఎం రాష్ట నాయకులు దూసరి విజయ్,మండల ప్రధాన కార్యదర్శి సందీప్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కెమిడి నాగరాజు, మండల నాయకులు మెడ శ్రీనివాస్ మల్లేష్, కార్తిక్,సాయి కుమార్,మధు సుధన్, నవీన్,ప్రశాంత్, రాజు, కార్తిక్ వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎంపీడీవో



**పర్వతగిరి ఆగస్టు 13 (జనంసాక్షి):** పర్వతగిరి మండల కేంద్రంలో భారీ వర్షాల వేల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో మాలోతూ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలుకమ్మ చెరువును సందర్శించి పరిశీలించారు. నీటిమట్టం కట్టకు సమాంతరంగా ఉన్నందున ప్రజలు ఎవరు చెరువు వైపు వెళ్లకూడదని సూచించారు. కల్లెడ వైపు వెళ్లే బైపాస్ రోడ్‌లో కాలువలో ఉన్న పిచ్చి చెట్లు చెత్తను జెసిబితో తొలగించేసారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిరఘు మేడిశెట్టి కరుణాకర్ పాల్గొన్నారు.

## ఊరు చెరువుల సందర్శించిన ఎమ్మెల్యే నాగరాజు జిల్లా కలెక్టర్ సత్యసరాద



**పర్వతగిరి ఆగస్టు 13 (జనంసాక్షి):** పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామపంచాయతి పరిధిలోని ఊరుచెరువును వర్ధన్నపేట శాసనసభ్యులు శ్రీ కె.ఆర్. నాగరాజు జిల్లా కలెక్టర్ సత్యశారద అదనపు కలెక్టర్ శ్రీమతి సంధ్యారాణి సందర్శించి అట్టి చెరువు కట్టకు వెంటనే మరమ్మతులు చేయవలసినదిగా ఆదేశిం చినారు ఇట్టి కార్యక్రమంలో ఆర్.డి.ఓ. శ్రీ సత్యపాల్ రెడ్డి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాలోత్ శంకర్ నా యక్ తహసీల్దార్ వెంక టస్వామి మండల పంచాయతీ అధికారి శేషాం జన్ స్వామి ,ఇరిగేషన్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ ఉప కార్యని ర్వాహక ఇంజనీర్ ఇతర అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## భారీ వర్షం తెగిన కుంటలు



**బెల్లంపల్లి, ఆగస్టు 13, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. బెల్లంపల్లి పట్టణంలోని రాంనగర్ బ్రిడ్జి మీదుగా వరద నీరు ప్రవహించి ఇళ్లలోకి చేరుకుంది. రాంనగర్ పరిసర ప్రాంతాల ప్రజలు వరద నీరు ఇళ్లలోకి రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురుకున్నారు. తాండూర్ మండలం నర్సాపూర్ వాగు ఉప్పొంగి ప్రవహించడంతో గర్భిణీ వాగు దాటాల్సి రావడంతో పోలీసులు, గ్రామస్తులు తాడు ద్వారా గర్భిణీని వాగు దాటిం చి ఆసుపత్రికి తరలించారు. నెన్నెల మండల కేంద్రంలోని ఎర్రవాగు ఉప్పొంగి ప్రవహించడంతో ఎర్రవాగుపై వేసిన తాత్కాలిక వంతెన ప్రవాహం దాటికి తెగిపో యింది. నూతనంగా నిర్మిస్తున్న అసంపూర్తి వంతెన నుంచే ప్రజలు రాకపోకలు సాగిస్తు న్నారు. కాగా నూతన వంతెన పనులు పూర్తి కాకపోవడం వల్ల వాహనదారులు లంబాడి తండా, కుర్మగూడెం, మన్నెగూడెం, కోణంపేట, భోగంపల్లి, ఖర్జీ జంగాల్ పేట, దమ్మిరెడ్డి పేట గ్రామాలకు వెళ్లలేక పోయారు. బిమిని మండలం ఖర్జీ భీం పూర్ గ్రామంలో నల్లకుంట చెరువు మత్తడి తెగిపోయింది. నల్లకుంట చెరువు మత్తడి తెగిపోవడం వల్ల చెరువు కింద 70 ఎకరాల ఆయకట్టు సాగు ప్రశ్నర్థకం అయింది. బెల్లంపల్లి పట్టణంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మున్సిపల్ కమిషనర్ రమేష్, బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు లోతట్టు ప్రాంతాలను సందర్శి ంచి ప్రజలను అప్రమత్తం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమ త్తంగా ఉండి ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలగకుండా చర్యలు తీసుకో వాలని, అధికారులు అందుబాటులో ఉంటారని ఏసమస్య వచ్చినా అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.



# దేశభక్తి పెంపొందించడానికే హర్ ఘర్ తిరంగా ర్యాలీ

- **మారబోయిన రాజేష్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 13 (జనంసాక్షి) :** యువతలో దేశ భక్తిని పెంపొందించడానికే హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షుడు సట్ల వెంకటరమణగౌడ్ అన్నారు. స్టేషన్ ఘనపూర్ బీజేవైఎం మండల అధ్యక్షుడు మార బోయిన రాజేష్ ఆధ్వర్యంలో తిరంగా బైక్ ర్యాలీ కార్య క్రమం స్టేషన్ ఘనపూర్ రైల్వే స్టేషన్ ప్రాంగణం నుండి హైదరాబాద్ హైవే మీదుగా బస్ స్టేషన్, హనుమకొండ రోడ్డు,అండర్ బ్రిడ్జి నుండి చత్రపతి శివాజీ వరకు నిర్వ హించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేషన్ ఘణపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు సట్ల వెంక టరమణ గౌడ్ హాజరయి మాట్లాడుతూ ప్రధానమంత్రి సరేంద్ర మోదీ దృఢమైనసంకల్పం, నిర్ణ యాత్మక నాయకత్వానికి సాయుధదళాల, ధైర్యసాహ సాలు,దేశ ప్రజల ఉమ్మడి ఆకాంక్షలు తోడవడంతో ఆపరేషన్ సిందూర్ గొప్ప విజయం సాధించిందని అన్నారు. మోదీ నాయకత్వంలో కొత్త సుసంపన్న, బల మైన,ఆత్మనిర్బర్ భారత్ కు ఇది నిదర్శనమని, ప్రతి పౌరుడికీ గర్వకారణమని,ఆపరేషన్ సిందూర్ అఖండ విజయం తర్వాత దేశ వ్యాప్తంగా ప్రజలు జాతీయ పతాకంతో దేశభక్తి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిం చారని అన్నారు .అదే ఉత్సాహంతో ఈరోజు జాతీయ వాదం పెంపొందించడా నికిప్రజల్లో రాబోవుతరాలకు దేశభక్తిభావం కలగజేస్తూ ముఖ్యంగా బీజేవైఎం ఆధ్వ ర్యంలో బైకు ర్యాలీ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, జనగామ జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు రడపాక ప్రదీప్,జిల్లా నాయ కుడు గోనెల శ్రీనివాస్,బిజెపి మండల ఉపాధ్యక్షుడు గోనెల శివకృష్ణ, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు బూర్ల విష్ణుమూర్తి, మంద రాజేష్ రెడ్డి. బీజేవైఎం మండల అధ్యక్షుడు మారబోయిన రాజేష్, నియోజక వర్గసోషల్ మీడియా కన్వీనర్ తోటిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, బిజెపి మండల కార్యదర్శి నారాబోయిన శ్రీనివాస్ , జిల్లా నాయకులు వంగ వేణు, బీజేవైఎం రాష్ట్ర నాయ కుడు కొలనుపాక శరత్, బూత్ అధ్యక్షుడు బల్ల రాజు, వడ్లకొండ అయ్యప్ప, రమేష్ చారి, రామ్ నాయక్ , కేశబోయిన మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో విద్యార్థుల ప్రతిజ్ఞ



**ఖానాపూర్ ఆగస్టు 13 (జనంసాక్షి) :** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నియం త్రణ పై విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. బుధవారం నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ సరిత మాట్లాడారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తే సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి క్యాతం సంతోష్ రెడ్డి, స్టూడెంట్ కౌన్సిలర్ సత్యనారాయణ, కళాశాల అధ్యాప కులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన డిప్యూటీ తహశీల్దార్‌ను సన్మానం



**నేరడిగొండ ఆగస్టు13 (జనంసాక్షి):** మండలంలో బదిలీపై వచ్చిన నూతన రెవెన్యూ డిప్యూటీ తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన మాడవి విశ్వనాథ్‌కి బుధ వారం రోజున మర్యాద పూర్వకంగా గిరిజనలంబాడీల ఐక్యవేదిక ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ కలసి శాలువతో సన్మానించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన విద్యార్థులు కుల ధ్రువీకరణ పత్రాల సర్టిఫికెట్ కోసం వస్తే కాలయాపన చేయకుండా వెంటనే సర్టిఫికెట్ జారీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కృష్ణ వినేష్ శ్రీకాంత్ ఉన్నారు.

## రోళ్లకల్ అకేరు నదిలో మృతదేహం గుర్తింపు

- **యస్‌డిఆర్‌ఎఫ్,తహసీల్దార్ టి.వెంకటస్వామి,పర్వతగిరి సీఐ రాజగోపాల్ పర్యవేక్షణలో ఉప్పలయ్య మృతదేహాన్ని గుర్తిపు**



**పర్వతగిరి, ఆగస్టు 14 (జనంసాక్షి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో సోమవారం నారాయణపురం గ్రామానికి చెందినకందికట్లఉప్పలయ్య గేదెలను మేపడానికి వెల్లి ఆకేరు వాగులో గల్లంతు అవగా రెండు రోజుల తీవ్రం గాగాలించినపర్వతగిరి పోలీసులు...యస్‌డిఆర్‌ఎఫ్ (రవీందర్,వారిటీం సహాయంతో పర్వతగిరి సీఐ రాజగోపాల్, తహసీల్దార్ టి.వెంకటస్వామి పర్యవేక్షణలో ఉప్పలయ్య మృతదేహాన్ని ఆకేరు వాగులో బుధవారం గుర్తించడం జరిగింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు పర్వతగిరి తహసిల్దార్ వెంకటస్వామి కానిస్టేబుల్ రాజు సుందర్ లాల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగుల చేయూత పెన్షన్ దారుల మహాసభను విజయవంతం చేయాలి

• **ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ మాదిగ**

**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 13 (జనంసాక్షి):** ఈ నెల 19 న నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించు వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ మాదిగ అన్నారు. స్టేషన్ ఘన పూర్ మండల కేంద్రంలో వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల నియోజకవర్గసమావేశం ఎంఎస్పి జిల్లా నాయకుడు గాదె శ్రీధర్ మాదిగ అధ్యక్షత జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జనగామ జిల్లా ఇంచార్జ్ బోడ సునీల్ మాదిగ మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ 4 వేల నుండి 6 వేలకు, వృద్ధులు, వితంతువుల చేయూత పెన్షన్ 2016 నుండి 4 వేల వరకు, కండరాల క్షీనత రోగులకు, ఇతర తీవ్రమైన రోగులకు 15వేలకి ఆంధ్రప్రదేశ్‌లో లాగా పెంచి, తెలంగాణఎన్నికలముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ని నిలబెట్టుకోవాలని గుర్తుచేశారు.డిసెంబర్ లోనే పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా నేటికీ పింఛన్లు పెంచకుండా వారి పెన్షన్ డబ్బులను పక్కదారి పట్టించి ద్రోహం చేశారని మండిపడ్డారు.ఎమ్మార్పీఎస్ పోరాటం తోఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ఆరోగ్యశ్రీ, వికలాంగుల,వృద్ధుల, వితంతువుల పెన్షన్ సాధించడం జరిగిందని, ఆ స్ఫూర్తితో తెలంగాణలో కూడా పెన్షన్



డిమాండ్స్ సాధించేవరకు విశ్రమించే ప్రసక్తేలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్, జిల్లా అధ్యక్షులు గడ్డం సోమరాజు, ఈగ చక్రపాణి, విహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి సందెన రవిందర్, ఎంఎస్పి సీనియర్ నాయకులు జెరిపోతుల సుధాకర్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొట్ల మహేష్, నలిమేల నాగరా జు,చాడ ఏలియా,గుర్రం అశోక్,ఎమ్మార్పీఎస్ మండ ల అధ్యక్షుడు గుర్రం నవీన్ మాదిగ,మండల నాయకులు రామచందర్ ,మారపాక సంపత్,మారపాక నాగరాజు, మాదిగ ఈశ్వర్ పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సే ప్రధాన ధ్యేయం

• **చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య**

**కాటారం ఆగస్టు 13(జనంసాక్షి):** కాటారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఈరోజు జరిగిన మొట్టమొదటి సర్వసభ్య సమావేశంలో ఏఎంసీ పరిధిలోని రైతు అభివృద్ధి సంక్షేమానికై చేపట్టాల్సిన అంశాలపై కమిటీ క్షుణంగా చర్చించారు. పలువురు డైరెక్టర్లు ఏఎంసి వైస్ చైర్మన్ బ్రహ్మారెడ్డిల సూచన మేరకు పలు తీర్మానాలు చేశారు.ఏఎంసి 12 ఎకరాల 9 గుంటలు స్థలాన్ని కబ్జాదారుల నుండి స్వాధీన పరచుకొని సరిహద్దు గోడ నిర్మించాలని పాలకవర్గం తీర్మానం చేశారు.రైతుల పశువులకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని . రైతులకు మరుగుదొడ్ల సౌకర్యం త్రాగునీటి సౌకర్యం కల్పించాలని .కోల్డ్ స్టోరేజ్ గోడౌన్స్ ఫుడ్ ప్రాసెస్ యూనిట్స్ నిర్మించడానికి ప్రభుత్వం నుంచి సహాయము కోరాలని తీర్మానించారు స్టడీ టూర్ ఏర్పాటు చేసి ఉత్తమ కమిటీని సందర్శించి మెరుగైన పాలన చేయాలని నిర్ణయించారు చెక్ పోస్ట్ లను బలోపేతం చేస్తూ నిరంతర నిఘా పెంచి మార్కెట్కు ఆదాయం పెరిగేలా చూడాలని తీర్మానం చేశారు రైతు ట్రాన్స్ఫార్మర్ రిపేర్ లో జరుగు తున్న ఆలస్యానికి,లూజ్ వైర్ సమస్యలపై స్పందించేలా ప్రత్యేక ప్రణాళికతో కమిటీ ముందుకు వెళ్లాలని తీర్మానించారు.ప్రాంగణంలో గార్డెనింగ్ చేపట్టి సిసి రోడ్డు నిర్మించి రైతులకు సౌకర్యాలు మెరుగుపరచాలని తీర్మానించారు .అనంతరం సబ్ కలెక్టర్ గారి



ఆదేశాల మేరకు పిఎస్‌సిసిఎస్ గోడౌన్ ను పరిశీలించి పాలకవర్గం రైతులకు సక్రమంగా పంపిణి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.అనంతరం చైర్పర్సన్ తిరుమల సమ్మయ్య మాట్లాడుతూ గౌరవ మంత్రివర్యులు శ్రీధర్‌బాబు సహాయ సహకారాలతో కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచి సబ్ డివిజన్ రైతుల ప్రధాన సమస్యల పరిష్కారానికి సాధిస్తున్న కృషి చేస్తామని అన్నారు . సెక్రటరీ లా షరీఫ్, వైస్ చైర్మన్ బ్రహ్మారెడ్డి ,పాలకవర్గ డైరెక్టర్లు తిరుపతిరావు, శ్రీనివాస్ ,రమేష్,రామకృష్ణ,షరీఫ్,రాజారాం,రాజయ్య, శ్రీనివాస్ రెడ్డి, శ్రీపాల్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీతో పనిచేయాలి

• **వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్**

**నల్లబెల్లి, ఆగస్ట్ 13 (జనంసాక్షి):** పోలీస్ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీసు ఉద్యోగి నిజాయితీతో పని చేయాలని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిసెప్షన్ సిసిటిఎన్ఎస్ విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ లోని పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుత దర్యాప్తులో ఉన్న కేసుల రికార్డులను పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడి, బీసీలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి శాఖాపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు పారదర్శకంగా న్యాయం అందించాలని పోలీసులకు సూచించారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతో పాటు మర్యాదపూర్వకంగా వ్యవహరించాల్సిన బాధ్యత ప్రతి పోలీస్ పై ఉన్నదని తెలియజేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు




నాటారు. ముందుగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న సీపీకి పోలీస్ అధికారులు పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. సాయుధ పోలీసులు సీపీ కి గౌరవ వందనం చేశారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, దుగ్గొండి సీఐ సాయి రమణ, నల్లబెల్లి ఎస్ఐ గోవర్ధన్, ఖానాపురం ఎస్సై రఘుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

• **రాష్ట్ర నాయకుడు గునిగంటి మోహన్**

**పెద్దవంగర ఆగష్టు 13(జనంసాక్షి):** అమరుల వ్యాధులు గీతన్న చైతన్య యాత్ర విజయవంతం చేయాలని కలుగీతా కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు గునిగంటి మోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎక్స్ రోడ్ వద్ద మండల అధ్యక్షుడు అనపురం రవి, ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గునిగంటి మోహన్ మాట్లాడుతూసర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ ఈనెల 16 న శనివారం రోజు న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేశారు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అనపురం



సుధాకర్,అనపురం వెంకటనారాయణ ,లాలు ప్రసాద్,బొమ్మెర మదర్,దీకొండ వెంకన్న, వీరన్న, అనపురం సాయికుమార్, పాల్గొన్నారు.

## బానోత్ వెన్నెల సైకిల్ యాత్ర అభినందనీయం

• **రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్**



**ములుగు బ్యూరో,ఆగస్ట్13(జనంసాక్షి):**మహిళా సాధికారితే ద్యేయం గా కామారెడ్డి కి చెందిన బానోత్ వెన్నెల చేపట్టిన సైకిల్ యాత్ర అభినందనీయమని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు.బానోత్ వెన్నెల కామారెడ్డి నుండి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రం లో మహిళా సాధికారిత కోసం చేపట్టిన సైకిల్ యాత్ర బుధవారం ములుగు జిల్లా కేంద్రానికి చేరుకుంది.ఈ సందర్బ ంగా బాదం ప్రవీణ్ వెన్నెల సైకిల్ యాత్ర కి స్వాగతం పలికి సన్మానం చేశారు. అనంతరం బాదం ప్రవీణ్ మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం డిగ్రీ చదువుతున్న వెన్నెల సైకిల్ యాత్ర చేపట్టడం గర్వించదగ్గ విషయమని అన్నారు.ముఖ్యం గా మహిళలకు వెన్నెల స్ఫూర్తి దాయకమని ఆయన కొనియాడారు. వెన్నెల ఖర్చుల నిమిత్తం బాదం ప్రవీణ్ 1000రూ.లు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మైపాల్ రెడ్డి,ఆకుతోట అన్వేష్ పాల్గొన్నారు.

## దేశభక్తి భావనతో దేశాన్ని
### శక్తివంతంగా చేసేందుకే హర్ ఘర్ తిరంగా యాత్ర

• **బిజెపిమండల అధ్యక్షుడు మోరే వేణుగోపాల్ రెడ్డి**



**చిట్యాల /మొగుళ్లపల్లి ఆగస్టు 13 (జనంసాక్షి):** దేశ ఐక్యత, దేశభక్తి భావనతో దేశాన్ని మరింత శక్తివంతంగా చేసేందుకే ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో హర్ ఘర్ తిరంగా యాత్ర ఉద్యమం ప్రారంభమైందని బీజేపీ మండల అధ్యక్షుడు మోరే వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం హర్ ఘర్ తిరంగా యాత్ర ఉద్యమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులతో జాతీయ జెండాలను చేతభూని జాతీయ గీతాపాలనలతో స్వాతంత్ర్య సమర యోధుల ను తలుచుకుంటూ వాడ వాడలా తిరంగా యాత్రను నిర్వహించారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు తమ త్యాగం, దీక్ష, అంకితభావంతో భారత స్వప్నాన్ని సాకారం చేయడానికి వారు చేసిన కృషి ఎనలేనిదని తెలిపారు. ప్రతి భారతీయుడు తన ఇంటి వద్ద జాతీయ పతాకాన్ని ఎగుర వేసి హర్ ఘర్ తిరంగా యాత్ర అనే దేశభక్తి ఉద్యమంలో భాగస్వాములు కావాలని వేణుగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండారి రవీందర్, బండారి శ్రీనివాస్, అరికాంతపు కృష్ణారెడ్డి, పులి వెంకట్ రెడ్డి, వంగ రవి పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

• **మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మంద నరేష్**



**చెన్నారావుపేట, ఆగస్టు 13(జనంసాక్షి):** వాతావరణ శాఖ సూచన ప్రకారం రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యూత్ కాంగ్రెస్ మండల నాయకులు మంద నరేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో అయన మాట్లాడారు. ప్రధానంగా వర్ష సమయంలో చెట్లకింద, పాడైన భవనాలు, శిథిలావస్థలో వున్న ఇండ్లలో ఉండరాదన్నారు.అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు విద్యుత్ వినియోగంలో విద్యుత్ స్తంభాలను, ట్రాన్స్ ఫార్మర్లను ముట్టుకోరాదని తెలిపారు.ఉధృతంగా ప్రవహించే వాగులు, చెరువుల వద్దకు వెళ్ళొద్దని కోరారు. అత్యవసర సమయంలో అధికారులకు గ్రామ యువత సహకారం అందించి ఎలాంటి ఆస్తినష్టం ప్రాణ నష్టం కలగకుండా చూసుకోవాలని పిలుపునిచ్చారు.

## యువత స్వయం ఉపాధి
### మార్గాలు ఎంచుకొని అభివృద్ధి చెందాలి

• **ఎస్సై రాజ్ కుమార్**

**కొత్తగూడ ఆగస్టు 13 (జనంసాక్షి):** నేటి యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని జీవితంలో అభివృద్ధి సాధించాలని కొత్తగూడ ఎస్సై రాజ్ కుమార్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్నపూర్ణ హొటల్ ను ప్రారంభించారు. జీవితంలో ఎదురయ్యే కష్టనష్టాలను ఓర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ ప్రారంభోత్సవంలో స్థానిక వ్యాపారులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి, ఆగస్టు 13 (జనంసాక్షి):** పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త. ఆర్ఆర్ పాన్ షాప్ అధినేత,నంద్యాల ఉమాకర్–నీరజ దంపతుల కూతురు,ప్రత్యుష– శ్రవణ్ నూతన దంపతుల వివాహం బుధవారం మండల కేంద్రంలోని రెడ్డి గార్డెన్‌లో జరగగా. ఇట్టి వివాహ వేడుకలకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఆయన వెంట నాయకులు పసునూరి నవీన్, మాచర్ల ఎల్లయ్య, బానోత్ మహేందర్ నాయక్,పాము శ్రీను,లకావత్ వెంకట్, కందుకూరి రాజేంద్ర చారి,.గాదేపాక శ్రీను, మామిండ్ల శోభన్,ఎడవెల్లి రమేష్, రాజ్ మహమ్మద్, తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చెన్నారావుపేట, ఆగస్టు 13 (జనంసాక్షి):** నేడు గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని నర్సంపేట విద్యుత్ ఆపరేషన్ డిఈ తిరుపతి, చెన్నారావుపేట విద్యుత్ ఏఈ జోగా నంద్‌లు బుధవారం తెలిపారు. పాపయ్యపేట గ్రామంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ లో లింగగిరి ఫీడర్ 33 కెవి విద్యుత్ పునరుద్ధరణ పనుల దృష్ట్యా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. పాపయ్యపేట సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలోని వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.

## వైభవంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ



**నల్లబెల్లి, ఆగస్టు 13 (జనంసాక్షి):** మండలంలోని నారక్కపేట గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల పండుగ బుధవారం వైభవంగా జరిగింది. డప్పు చప్పుల నడుమ గ్రామ ఆడపడుచులు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా పోచమ్మ తల్లి దేవాలయానికి చేరుకున్నారు. సారాచీరే, నైవేద్యాన్ని తల్లికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. యాట పోతులు, కోళ్లను బలిచ్చి తల్లి మొక్కులను తీర్చుకున్నారు.చల్లంగా చూడుతల్లి అంటూ గ్రామస్తులు పోచమ్మ తల్లిని వేడుకున్నారు.

## విద్యార్థులకు షూస్ స్కూల్ బ్యాగుల పంపిణీ



**మాహాముత్తారం ఆగస్టు 13(జనంసాక్షి):** దాతల సహాయంతో విద్యార్థులకు పంపిణీ చేశారు.మండలంలోని కొర్లకుంట ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు దాతల సహకారంతో బుధవారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిరీష తెలిపారు. గ్రామీణ నిరుపేద విద్యార్థులకు తోడ్పాటు అందించిన దాతలను పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. 38 మంది విద్యార్థులకు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్ కుమార్ సమ్మయ్య మౌనిక స్వాతి గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- డాక్టర్ శ్రీధర్ సుమన్ డిఐఈఓ వరంగల్

**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 13(జనంసాక్షి):** స్థానిక ఏవివి మాల్ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నేడు మత్తు పదార్థాల వ్యతిరేకంగా "నష ముక్త్ భారత్" అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ సుమన్ విద్యార్థులను ఉద్దేశం మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని తద్వారా తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో, పట్టుదలతో, లక్ష్యం సాధించి ఉన్నత పౌరులుగా ఎదగాలని అన్నారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ భూజేందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి కోడి మాల శ్రీనివాస రావు, మాట్లాడుతూ ఏవివి కళాశాల విద్యార్థులు అన్నిరంగంలో ముందుంటారని ముఖ్యంగా సమాజ రుగ్మతలపై ప్రజలకు చైతన్య, అవగాహన కార్యక్రమాలు కలిగిస్తారని ఈ "నష ముక్త భారత్ "లో మా విద్యార్థులు పాల్గొని చుట్టుపక్కల వారికి కూడా మత్తు పదార్థాల యొక్క అనర్థాలను తెలియజేపి ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మినచో కలిగినచో వారి యొక్క ఇన్ఫర్మేషన్ స్థానిక అధికారులకు తెలియజేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం డ్రగ్ వ్యతిరేక పోస్టులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టరే ఎస్ అనిత ,సంజీవ, డాక్టర్ శ్రీధర్ ,సప్న ,డాక్టర్ బి గోపి విద్యార్థులు సన, సహిస్తా, దేవిశ్రీప్రసాద్, సాకేత్, నవ్య, రాజకుమార్ ,చిరంజీవి, దస్తగిరి, సాత్విక్, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.




# పంచాయతీ కార్యదర్శులు లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలి

- ఎంపీడీవో రవీంద్రనాథ్

**మహదేవపూర్ ఆగస్టు 13 (జనంసాక్షి):** రానున్న మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలపడంతో గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో అందుబాటులో ఉండి లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఎంపీడీవో అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున గ్రామపంచాయతీ కార్యదర్శిలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ . రానున్న మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలుపడంవల్ల పంచాయతీ కార్యదర్శులు సంబంధిత గ్రామ పంచాయతీలో అందుబాటులో ఉండాలని గోదావరి పరివాహక ప్రాంతంలోకి చేపలు పట్టుటకు వెళ్లకూడదని పశువుల, గొర్ల ,మేకల ,కాపర్లు కూడా వాగులను దాటించి మేతకు తీసుకొని పోకూడదని గ్రామంలో టాం టాం చేయించాలని తెలిపినారు. భారీ వర్షాలకు పాత ఇల్లు కూలిపోయే అవకాశం ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేయాలని, ప్రాణనష్టం జరగకుండా చూడాలని తెలిపినారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ. పంచాయతీ కార్యదర్శులు గ్రామంలో అందుబాటులో ఉండాలని ఎప్పటికప్పుడు మండల స్థాయి అధికారులకు సమాచారం అందించాలని, భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యి నివాస గృహములకు నీరు చేరే అవకాశం ఉన్న సందర్భంలో వారిని వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాటు చేయాలని, సూచించారు. ఎప్పటికప్పుడు సమాచారం ప్రజలకు అందించి అప్రమత్తం చేయాలని తెలిపినారు. ఈకార్యక్రంలో ఎంపీడీవో రవీంద్రనాథ్. తాసిల్దార్ రామారావు, ఎంపీఓ ప్రసాద్ సెకండ్ ఎస్సై పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## వెంటనే స్పందించిన పదో వార్డు మాజీ కౌన్సిలర్



**నర్సంపేట ఆగస్టు 13 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలోని పదో వార్డులో. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్నటువంటి అకాల వర్షాలకు పదో వార్డులో గల పెద్ద కాలువలో గుర్రపు డెక్క కొట్టుకొని వచ్చి కాలువ జాము అవడంతో వర్షపునీరు సకాలంగా వెళ్లిపోకపోవడంతో పెద్ద కాలువ ముందు ఉన్నటువంటి రోడ్డుపైకి నీరు చేరుకొని ఇండ్లలోకి వస్తున్నదని చెప్పి అక్కడివాసులు స్థానిక మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్‌కు చెప్పడంతో వెంటనే స్పందించి నటువంటి మాజీ కౌన్సిలర్ మున్సిపల్ అధికారులకు కమిషనర్ అదేవిధంగా సానిటేషన్ ఇనస్పెక్టర్ కిరణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించినటువంటి అధికారులు ఉదయం ఏడు గంటలకే చేరుకొని జెసిబి సహాయంతో అక్కడున్న కాలనీవాసుల సహాయంతో ఆ యొక్క గుర్రపు డెక్కన్ తొలగించి కాల్వకు అడ్డంకులు ఉన్నటువంటి వాటిని చెట్లను అక్కడ జామ్ అయిన టువంటి పరిసరాలను మొత్తం శుభ్రం చేసి నీరు సజావుగా వెళ్ళేటటువంటి కార్యక్ర మాన్ని వెంటనే చేయడం జరిగింది వారు పేర్కొన్నారు వార్డులోని ప్రజలందరూ స్థానిక మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ మరియు సానిటేషన్ ఇనస్పెక్టర్ కిరణ్ కుమార్ మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది అన్నారు ఈ కార్యక్రమంలో ఎదురబోయిన రామస్వామి. పస్తం కృష్ణ .గుగులోతు గనేష్ మల్యాల శ్రీను తోటకూరి నర్సింహరాములు మద్దెల శ్రీను కోటసురష్ వార్డులోని తదితరులు పాల్గొనడం జరిగినది.

## నల్ల బెల్లం, పటిక ధ్వంసం



**మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు 13(జనంసాక్షి):** మహబూబాబాద్ పరిధిలోని వివిధ కేసుల్లో పట్టుకున్న నల్ల బెల్లం ,పటికని పోలీసు మరియు ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా ధ్వంసం చేయడం జరిగింది. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఆదేశానుసారం, పోలీస్ విభాగం , ఎక్సైజ్ శాఖ సంయుక్త చర్యలో భాగంగా, రూరల్ పీఎస్, టౌన్, కేసముద్రం, కురవి మరియు డోర్నకల్ పీఎస్ పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న 500 క్వింటాళ్ల నల్ల బెల్లం మరియు 50 క్వింటాళ్ల పటిక ను రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జమాండ్లపల్లి వద్ద ఉన్న మున్నేరు వాగులో ధ్వంసం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి రావు, ఎక్సైజ్ సీఐ చిరంజీవి, రూరల్ సీఐ సర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్, టౌన్ ఎస్ఐ ప్రశాంత్, రూరల్ ఎస్ఐ రవికిరణ్ , దీపిక ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా కల్పించాలి

- **ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి**
- **జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజలకు అందుబాటులో ఉంటూ, పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు భరోసా కల్పించే విధంగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖేరే అన్నారు. బుధవారం వార్షిక తనిఖీలో భాగంగా కొయ్యూరు పోలీసు స్టేషన్ ను ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ సిబ్బంది పనితీరును, వివిధ రకాల రికార్డులను పరిశీలించడంతో పాటు, వివిధ ఫిర్యాదులు, తీసుకున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను,గ్రేవ్ కేసెస్‌లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, కోర్ట్‌లో పెండింగ్‌లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, సమస్యాత్మక గ్రామాల వివరాలు, ట్రబుల్ మాంగర్స్, వివరాలను ఎస్సై నరేష్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం, భరోసా వారిలో కలిగించాలన్నారు.




నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే పోలీసులు వేగంగా స్పందించాలని, రానున్న స్ధానిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టాలని, అలాగే అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి, పటిష్ట చర్యలు తీసుకోవాలనీ ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, సీఐ నాగార్జున రావు, ఎస్సైలు మహేంద్ర కుమార్, రజన్ కుమార్, సిసి ఫసీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అధిక వర్షపాతం... రైతుకు మిగిల్చిన భారీ నష్టం

- **సుమారు 25 ఎకరాల్లో కొట్టుకుపోయిన వరి భారీగా ఏర్పడ్డ ఇసుక మేటలు**
- **ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతుల విజ్ఞప్తి**

**మంగపేట ఆగస్ట్ 13(జనంసాక్షి):** గత రెండు రోజులుగా కుంభవృష్టిగా కురిసిన వర్షంతో మండలంలోని చెరుపల్లి పంచాయతీ పరిధిలోని ఆయకట్టు రైతుల వరి పొలాలలో నాగమల్లయ్య కుంట, పెద్ద చెరువులు పూర్తిగా నిండి మత్తడి పొంగిపొర్లడంతో ఆయకట్టులోని రైతులకు భారీ నష్టాన్ని నిలిపింది. రైతు సాగుచేసిన వరి పంట సుమారు 25 ఎకరాల మేర వరి నాట్లు పూర్తిగా కొట్టుకొని పోవడంతో పాటు భారీ స్ధాయిలో వరి పొలంలో ఇసుక మేటలు వేసింది. పంట నష్టపోవడంతో ఆయకట్టు రైతులు పూజరి రమేష్, పూజరి సతీష్ ల పంటలు పూర్తిగా కొట్టుకొని పోయి పంట పనికిరాకుండా చుట్టూ పక్కలున్న సుమారు 25 ఎకరాల మేరకు ఇసుక మేటలతో నిండిపోయింది. రెండు రోజుల కుంభవృష్టి వర్షంతో నెల రోజుల పాటు ఏపుగా పెరిగిన వరి నాటు అన్నదాతల నోటికాడి పంట నెలమట్టం కావడంతో ఆగమైనట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం



స్పందించి పంట నష్టం అంచనా వేసి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయకట్టు రైతులు వేడుకున్నారు.సుమారు 2.50 లక్షల మేర పంట నష్టం జరిగింది : బాధిత రైతు పూజరి రమేష్ గత నెల రోజుల క్రితం నాకున్న 15 ఎకరాల వ్యవసాయ భూమిలో వరి నాటు వేశాను. కానీ గత రెండు రోజుల నుండి కురుస్తున్న కుంభవృష్టి వర్షంతో వరి పంట అంతా పనికిరాకుండా నాశనమైందని ఈ విషయంపై వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి నష్ట పరిహారం అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

# అందరికి చదువు -మనందరి బాధ్యత

**నూగూర్ వెంకటాపురం ఆగస్టు 13(జనంసాక్షి):** మండల కేంద్రంలో మండల విద్యాధికారి జివి వి సత్యనారాయణ ఆధ్వర్యంలోనవ భారత్ సాక్షరాత (ఉల్లాస్ )కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోజివివి సత్యనారాయణ మాట్లాడతూ భారత ప్రభుత్వం సహకారం తో తెలంగాణ రాష్ట ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలందరికి(18 సం నిండిన వయోజనులు) చదవడం రాయడం వచ్చి ఉండాలనే ఉద్దేశంతో ఎంతో ప్రతిష్మాత్మకంగా ఉల్లాస్ అనే కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వచ్చిందని ఆయన తెలిపారు.దీనిలో భాగంగా ఆవాస ప్రాంతాలలో చదవడం,రాయడం రాని వారిని గుర్తించడం జరిగిందని అన్నారు. వీరికి చదువు నేర్పించడానికి వాలంటరీ టీచర్స్‌ను గుర్తించడం జరిగిందని అన్నారు.వీరికి గ్రామ స్థాయి లో శిక్షణ ఇవ్వడానికి గ్రామస్థాయి ఆక్టివ్ టీచర్ కు మరియు ఆక్టివ్ వి వో ఏ కి నేడు మండల స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు.ఇందులో భాగం గానే 10 వ తరగతి, ఇంటర్ పూర్తి చేయలేక పోయిన



వారు ఓపెన్ స్కూల్ ద్వారా అవకాశం ఉందని అన్నారు. మినిమం ఫీజు తో పదవతరగతి, ఇంటర్ పూర్తి చేసుకోవచ్చును జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాపురం లో ఓపెన్ స్కూల్ సెంటర్ ఉంది అని తెలియ జేయజేశారు.ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ ఎల్ రాజు,బి అశోక్ ,పి సూర్య నారాయణ , సి ఆర్పీ,సిసిఎస్ సెర్ప్, ఏపి ఎం అప్పారావు, మండల విద్యాధికారి పాల్గొన్నారు.

# అడక్వసిని రద్దు చేయాలి...

- **జివో 2ను సవరించాలి**
- **తెగ జిల్లా అధ్యక్షులు అంగోత్ భద్రయ్య**

**చెన్నారావుపేట, ఆగస్టు 13(జనంసాక్షి):** తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం (తెగ)వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో దళిత ఉద్యమనేత, మాదిగ హక్కుల పోరాటసమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగను మర్యాదపూర్వకాగా కలిశారు.ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల, ఉపాధ్యాయుల ప్రమోషన్లలో రిజర్వేషన్ అమలు చేసే సందర్భంలో జిఓనెం 2 లోని అడక్వసీ పదాన్ని సాకుగా చూపుతూ ఓపెన్ లో నియామకం పొందిన వారిని లేదా ఓపెన్ లో ప్రమోషన్ పొందిన వారిని ఎస్సీ, ఎస్టీ కోటా కింద లెక్కించి ఎస్సీకి 15 శాతం, ఎస్టీకి 10 శాతం అడక్వసీ ప్రకారం పూర్తి అయిందని పరిమితం చేస్తూ ఎస్సీ, ఎస్టీల రోస్టర్ లను ఓపెన్ వారికి కేటాయించటం వల్ల ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ, ఉద్యోగులకు ప్రమోషన్లు రాక తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ముమ్మందు ప్రమోషన్లు వచ్చే అవకాశం లేనందున అట్టి జిఓను సవరింప చేయడానికి తమవంతు సహకరించాలని కోరారు. అందుకు ఆయన స్పందిస్తూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్ లలో రిజర్వేషన్ కోసం తను చేసిన కృషి ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2003లో ఎస్సీ, ఎస్టీలకు



ప్రమోషన్ లలో రిజర్వేషన్ అమలు కోసం తీసుకోవచ్చిన జీవో 2లోని అడక్వసి అనేదాన్ని అనుసరించే విధానంవల్ల ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు అన్యాయం జరగుతుందన్నారు.కావున జీవో2 సవరణకు నావంతు కృషి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలోఅజ్మీర స్వామి, బోడపూల్ సింగ్, బోడ భద్రు, పాల్గొన్నారు.

# లిక్కర్ లారీ బోల్తా విలువ చేసే బీర్లు నేలపాలు

**భీమదేవరపల్లి, ఆగస్టు 13(జనంసాక్షి):** సిద్దిపేట హనుమకొండ ప్రధాన రహదారిపై భీమదేవరపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల సమీపంలో బుధవారం వేకువజామున కల్వర్టును ఢీకొన్న సంఘటనలో లిక్కర్ లారీ బోల్తా పడింది.ఈ ఘటనలో డ్రైవర్ బాలు దాస్, క్లీనర్ నరేష్ క్షేమంగా బయటపడ్డారు. సంగారెడ్డి నుండి హనుమకొండ డిపో 1కు పెట్టెలతో కూడిన బీర్లను లారీలో తరలిస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. లారీ డ్రైవర్ బాలుదాస్ నిద్రమత్తులో వాహనం నడపటం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని వాహనదారులు,ఎక్సైజ్ పోలీసులు భావిస్తు న్నారు. లారీలో ఉన్న లిక్కర్ ఒక పెట్టెలో 12 బాటిల్స్ ఉన్నాయి. వాటి విలువ రూ.25 లక్షలు ఉంటుందని ఎక్సైజ్ సీఐ తెలిపారు. లిక్కర్ బాటిల్స్ అపహరణకు గురికాకుండా ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్, ఎస్సై తిరుపతి, సిబ్బంది ఖలీల్,లాల, రవీందర్,ముల్కనూరు పోలీస్ శోభన్ బాబు, నిర్వహించారు.



# గ్రామాల్లో కొనసాగుతున్న వైద్య శిబిరాలు



**మంగపేట ఆగస్ట్ 13 (జనంసాక్షి):** మంగపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చెరుపల్లి, తిమ్మంపేట గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించినట్లు పిహెచ్చి వైద్యాధికారిని సోమ అఖిల తెలిపారు. చెరుపల్లి గ్రామంలో చెరుపల్లి పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ గోపగాని తరుణ్ గౌడ్, తిమ్మంపేట గ్రామంలో తిమ్మంపేట పల్లె దవఖాన వైద్యాధికారి డాక్టర్ చందా మనోజ్ కుమార్ ల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో హాజరైనటువంటి గ్రామస్తులకు జ్వర లక్షణాలు కలిగిన వారిని గుర్తించి వారికి రక్త నమూనాలను సేకరించి అనంతరం వచ్చినటు వంటి ఫలితాల ఆధారంగా వారికి మందులను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. అలాగే వర్షాలు భారీగా కురుస్తున్న సందర్భంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అలాగే సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ ఇతరత్రా వ్యాధులు పెరిగే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతిరోజు కాల్చి చల్లాల్సిన నీటిని త్రాగాలని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారికి సూచించారు. కార్యక్రమంలో పల్లె దావకాన వైద్యాధికారులు డాక్టర్ చందా మనోజ్ కుమార్, గోపగాని తరుణ్ గౌడ్, హెల్త్ సూపర్వైజర్స్ పద్మ, ముత్తమ్మ, హెచ్ఈఓ ఖలీల్, ఏఎన్ఎం మమత, లలిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

- **సింగపురం ఇమ్మానీయేల్ రాజ్**



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 13 (జనంసాక్షి):** మృతుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా మని స్టేషన్గన్పూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సింగపురం ఇందిరా కుమారుడు, కాంగ్రెస్ యువ నాయకుడు సింగపురం ఇమ్మానియేల్ రాజు అన్నారు. బుధవారం ఆయన వేలేరుమండలం మల్లికుదుర్ల గ్రామానికి చెందిన రంగు రామచంద్ర గౌడ్,బట్టు వెంకటయ్యలు అనారో గ్యంగా ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి చిత్రపటాలకు పూల మాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబాలను ఓదార్చి సానుభూతి వ్యక్తం చేశారు.పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్త కుటుంబాల కు అండగా నిలుస్తామన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లూరి మౌనిక, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సింగపురం నాగయ్య, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ రడపాక రాజ్ కుమార్, స్టేషన్ ఘన్పూర్ ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు సింగపురం దయాకర్ , మహిళా కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నారగోని పద్మ, మల్లికుదు ర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు తెల శ్రీకాంత్, సీనియర్ నేత లు కమ్మగొని ప్రభాకర్ , వడ్లకొండ గిరిబాబు, కత్తి సుధాకర్ , బాపిరెడ్డి, రాజు, బట్టు అంజయ్య, బట్టు సాగర్, రాజిరెడ్డి, జాఫర్గడ్ మండల మాజీ జెడ్పిటిసి సదయ్య గౌడ్, ధర్మసాగర్ మండల కన్వీనర్ భిక్షపతి, చిల్పూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు బాలరాజు, సీనియర్ నాయకులు నాయకులు సామెల్, తాటికొండ సంపత్, యువ నాయకులు రాజశేఖర్, ప్రతిష్ పాల్గొన్నారు.

### తాసిల్దార్ కార్యాలయ బ్యాంక్
## అకౌంట్ వివరాల నివేదిక తెలుపండి



**చిట్యాల ఆగష్టు 13 (జనంసాక్షి) :** చిట్యాల తహసిల్దార్ కార్యాలయ బ్యాంక్ అకౌంట్స్ వివరాల నివేదిక ఇవ్వాలని ఆర్టిఐ సమాచార హక్కు చట్టం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ షేక్ ఇమామ్ బాబాకు ఆర్టిఐ ఫార్మాట్లో దరఖాస్తు అందజేశారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ 2023జూలై నుండి 2025 జులై వరకు చిట్యాల తాసిల్దార్ బ్యాంక్ అకౌంట్ (ఎస్బిఐ) జమ ఖర్చు వివరాలు జిరాక్స్ కాపీలు సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ఇవ్వాలని కోరారు . కార్యాలయంలో ప్రభుత్వము నుండి ఇసుక అక్రమ రవాణా చేసిన క్రమంలో విధించిన పెనాల్టీ, పూర్తి వివరాలు కోసం సమాచార హక్కు దరఖాస్తు సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, రామ్ రెడ్డి, పాల్గొన్నారు.

### నూతన వధూవరులను
## ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**గణపురం,ఆగష్టు 13( జనంసాక్షి ):** గణపురం మండల మాజీ జడ్పీటిసి మోటపోతుల శివ శంకర్ గౌడ్ - లావణ్య కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని బుధవారం నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి. ఆయన వెంట గణపురం బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలు సాని లక్ష్మీ నరసింహారావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బైరాగాని కుమారస్వామి, గాజర్ల చింటూ, మార్క సాయి, హాఫిజ్,వాజిత్, చక్రి, అభి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



**చెన్నారావుపేట, ఆగష్టు 13 (జనంసాక్షి):** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పెరుమాండ్ల మల్లా రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పరపెల్లి గ్రామంలోని సౌళ్ల తండా నుండి 13 కుటుంబాలు బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ లో చేరారు.నూతనంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, క్లస్టర్ ఇంచార్జ్ తప్పెట రమేష్, మాజీ ఎంపీటీసీ బల్గురి నరేందర్ రెడ్డి, దొనకొండ కర్ణాకర్ రెడ్డి, గుళ్లపెల్లి కర్ణాకర్, కొత్తపెల్లి కర్ణాకర్, పులి సారయ్య, పాల్గొన్నారు.

## నాటుసారాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**మన ఆగష్టు 13 (జనంసాక్షి) :** మండలంలోని ఇక్బాల్పూర్ గ్రామానికి చెందిన మాలవత్ గోవింద్ ద్విచక్ర వాహనం పై ఇక్బాల్పూర్ నుండి న్యూ సంఘ్వి కి 08 లీటర్ల నాటుసారాయి తరలిస్తుండగా ప



ట్టుకున్నట్టు ఎక్సైజ్ అధికారులు బుధవారం పట్టుకున్నారు. మాలవత్ గోవింద్ పై కేసు నమోదు చేసి బైక్, 08 లీటర్లు నాటుసారాయి స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. నాటుసారాయి తయారీ చేసినా, విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అమెరికా సామ్రాజ్యవాదం నుండి మన దేశ సార్వభౌత్వాన్ని కాపాడుకుందాం



**వరంగల్ ఎంజీఎం, ఆగష్టు 13(జనంసాక్షి):** జాతీయ సంఘాల పిలుపులో భాగంగా ఆల్ ట్రేడ్ యూనియన్స్ రైతు సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తాలో ఎస్ కే యం జిల్లా అధ్యక్షుడు రాచర్ల బాలరాజు అధ్యక్షతన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మిక రైతు సంఘాల నాయకులు గన్నార రమేష్, ముక్కెర రామస్వామి, సోమిరెడ్డి శ్రీనివాస్, ఈసంపల్లి బాబు, అక్కనపల్లి యాదగిరి, ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సామ్రాజ్యవాద అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారతదేశంపై పెత్తనాన్ని చలాయిస్తూ దేశ సార్వభవాన్ని మంట కలుపుతూ మన దేశంపై తన వ్యాపార లాభాల కోసం 50 శాతం సుంకాలను విధించడం వల్ల దేశ ప్రజానీకాన్ని మంట కలిపే విధంగా ఉందన్నారు. ట్రంపు భారతదేశాన్ని యావత్ ప్రజానీకాన్ని తాకట్టు పెట్టే ప్రయత్నం కొనసాగిస్తూ ఉంటే దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఏమి చేస్తున్నట్లు ట్రంపు చట్టపట్టలేసుకొని మైత్రిని కొనసాగించిన పరిస్థితి ఏమైందన్నారు 50% సుంకాలను మన దేశంపై ఎందుకు విధించారు దేశ ప్రజలకు నరేంద్ర మోడీ గారు సమాధానం చెప్పాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంపు పాకిస్తాన్ పై కొత్తగా మైత్రిని కొనసాగిస్తూ మన దేశంపై శత్రుత్వాన్ని పెంచే విధంగా ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ట్రంపు తన ఆయుధాలను అమ్ముకోవడం కోసం పేద దేశాలపై పెత్తనం చలానిస్తున్నాడు అన్నారు. ఒక పక్కన ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని దేశ ప్రజాస్వామ్యాన్ని మంటగలిపే విధంగా అమెరికా అధ్యక్షుని మన దేశాన్ని తాకట్టు పెట్టే విధంగా మోడీ ప్రయత్నం చేశారని అన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికప్రజ వ్యతిరేకంగా పాలన కొనసాగిస్తుందన్నారు. ఈ దేశంలో ఉన్న ఖనిజ సంపద సహజ వనరులు ప్రభుత్వ రంగ సంస్థలను విదేశీ పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టబెడుతున్నటువంటి పరిస్థితి దాపరించిందన్నారు దేశంలో నిరుద్యోగం పేదరికం ధరల పెరుగుదల వల్ల ప్రజానీకం కార్మిక వర్గం బ్రతికే అటువంటి పరిస్థితి లేదన్నారు 50% సుంకాల మూలంగా మరోసారి భారతదేశంలో ధరలు విపరీతంగా పెరిగే అవకాశం ఉందని దేశ ప్రజలు బ్రతికేయటువంటి పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజానీకాన్ని హక్కుల కోసం కార్మిక వర్గాపోరాటాలు చేయకుండా అంచు వేస్తుందన్నారు. ఎంతో ప్రాణ త్యాగం చేసి పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి యాజమాన్లకు పెట్టుబడిదారులకు అనుకూలంగా హక్కులను తీసుకువచ్చి కార్మిక వర్గం ను బానిసత్వంలోకి నెట్టే విధంగా బిజెపి ప్రభుత్వం ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తుందన్నారు విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మన దేశ మనుగడను కాపాడుకోవడం కోసం కార్మిక హక్కులను రక్షించుకోవడం కోసం పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేయాలని ప్రజా సంఘాల నాయకత్వం పిలుపునిచ్చారు. ఇప్పటికైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాపాడాలని అమెరికా సామ్రాజ్యవాద పెత్తనాన్ని వెనక్కి కొట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు కార్మిక సంఘాల నాయకులు, నర్రా ప్రతాప్, వీరగోని శంకరయ్య, చిర్రా సూరి ,తిరుపతి, కోరబోయిన కుమార స్వామి, మాలోత్ సాగర్, ఎండి యాకూబ్, బొట్ల శ్రీనివాస్, సుంకా మొగిలి, ఎండి మెహబూబ్ పాషా, మల్లికార్జున్, ఓదేల్ ,రత్నం పాల్గొన్నారు.

## క్యాన్సర్ రహిత సమాజముగా ప్రతిమ ఫౌండేషన్ వికాస తరంగిణి వారి ఆరోగ్య సదస్సు



**నర్సంపేట ఆగష్టు 13( జనంసాక్షి) :** హనంకొండ, వరంగల్ జిల్లా, ప్రతిమ సూపర్ స్పెషాలిటీ క్యాన్సర్ హాస్పటల్ నందు వికాస తరంగిణి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ బచ్చు రాధాకృష్ణ వారి కార్యవర్గ బృందం వివిధ శాఖల కార్యకర్తల ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహస సదస్సు 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్బంగా మెగా క్యాంపును ప్రారంభించడానికి మన జగధాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ స్వామి వారు స్వయంగా హాజరై వ్యాధి గ్రస్తులైన వారికి మొదటి సంతకం చేసి ఘనంగా ప్రారంబం చేశారు ఈ సందర్బంగా అయన మాట్లాడుతు ప్రజలు సమాజంలో కలుషితమైన వాతావరణం పరిస్థితి దృష్ట్యా ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించాలని వ్యాధులు మనకి తెలియకనే శరీరంలో ఉంటాయాని అవి గొంతు కావొచ్చు, గర్బాషయం, దీర్ఘ తలనొప్పి, డెంటల్ కావొచ్చు, నోటి క్యాన్సర్, గైనిక్, రొమ్ము, బ్రెయిన్, నోటి క్యాన్సార్, కీల్ల నొప్పులు, నరాల బలహీనత బోన్ క్యాన్సర్ ఇత్యాధి వ్యాదులు మొధటి దశలోనే గుర్తించి ఇట్టి ఉచిత సేవ ప్రతిమ ఇన్స్టిట్యూట్ మరియు వికాస తరంగిణి సంయుక్త ముగా నిర్వహించడం వరంగల్ జిల్లాకే గమనార్హం అని ఇట్టి ఔషాధ చికిత్స వినియోగం చేసుకోవాలని, ఒక వేల క్యాన్సర్ అని నిర్ధారణ ఐతే చికిత్స ఛేయడానికి ప్రతిమ హాస్పటల్ ముందుకు వచ్చిందని వారి యజమాన్యానికి డాక్టర్స్ బృందానికి మంగళాశాషనాలు తెలిపారు ఇంతటి వర్షాలు ప్రతి కూల వాతావరణం వున్నా వయస్సు పైబడిన వికాస తరంగిణి మహిళలు సభ్యులు కార్యకర్తలు కో ఆర్డినేటర్స్ అందరికి మంగళశాషనాలు చెప్పారు, వరంగల్ లో క్యాన్సర్ ముక్త లేని జిల్లా గా చెయ్యాలని చెప్పారు కార్యక్రమ ప్రారంభంలో మొధట హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ అవినాష్ గారు, మాట్లాడుతూ ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్ తెలంగాణ లోనే మొట్టమొదటి ట్రిపుల్ ఎఫ్ టెక్నాలజీ, మూడు వందల పడకలు,క్యాన్సర్ డయాగ్నిక్, గ్రాస్ట్రో ఎంటరాలజీ, డయాలసిస్, ఐసీసీయు ఎమర్జెన్సీ 24 గంటలు సేవలకై మా ఇన్స్టిట్యూట్ ముందుకు వస్తుందని ఇట్టి సేవ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు, వికాస తరంగిణి అధ్యక్షులు శ్రీ రాధా కృష్ణ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క వికాస తరంగిణి కార్య కర్త, ఆచార్య సేవగా, ఆచార్యులవారు ఆనందించే విధముగా, ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా ఒక్క సంవత్సరం వరుసగా గ్రామ గ్రామాల్లోకి ఇంటింట ప్రజల్లోకి వెల్లి ప్రచారం చెయ్యాలని ఈ క్యాంపు యొక్క వివరాలను అన్ని కరపత్ర పాంప్లెంట్ ద్వారా రోగాల సమాచారంకార్యకర్తలు ప్రచారం చెసి వ్యాధిగ్రాస్త బాధితులను గుర్తించి వారి పేరు రిజిస్ట్రేషన్ చికిత్స తీసుకుని రావాలని సహకరించాలని చెప్పారు చివరగా వచ్చిన అన్ని వివిధ శాఖలకు స్వామి వారు మంగళషాశనాలు తెలిపారు.

# ధర్మరావుపేటలో ఘనంగా పోచమ్మతల్లి బోనాలు

**గణపురం,ఆగష్టు 13(జనంసాక్షి ):** మండలంలోని ధర్మారావుపేటలో బుధవారం నాడు పోచమ్మ తల్లి బోనాల జాతర అంగరంగ వైభవంగా జరగింది. కార్యక్రమంలో భాగంగా గ్రామ దేవతలకు చిర సారె పసుపు కుంకుమ పూలు పండ్లు డప్పు చప్పుల్లతో శివసత్తుల ఆటపాటలతో కోడి మేకల భక్తుల సందడితో ఊర పోచమ్మ తల్లి బోనాల జాతర ఊరంత ఉత్సాహంతో ఉత్సవాన్ని విజయవంతంగా జరుపుకున్నామని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతుల ఆగమ్మ, ఉప సర్పంచ్ ఆకుల తిరుపతి, సింగల్ విండో డైరెక్టర్ పూజారి రాజేందర్, మత్స్య శాఖ అధ్యక్షులు ఆకుల రాజన్న, గౌడ సంఘం అధ్యక్షులు నారగాని ఎల్లాస్వమి, మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు బాపని రాజయ్య, రజక సంఘం అధ్యక్షులు జాలిగాపు రాజయ్య,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కడారి బాబు, కమిటీ సభ్యులు దూలం శంకర్ ,కాటకం స్వామి ,గ్రామ స్తులు ఆకుల రవీందర్,వాలా నర్సింగరావు,ఆకుల దామోదర్ ,బాపని సాంబయ్య ,బెనికి



రాజేందర్, కేశెట్టి కుమారస్వామి, అక్కపెల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

• ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

**నూగూర్ వెంకటాపురం ఆగస్టు 13(జనంసాక్షి):** ములుగు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు,వరదలు సంభవించే అవకాశం ఉందని ఇటీవలి వాతావరణ సూచనల దృష్ట్యా, ఏటూరునాగారం పోలీసులు రాబోయే 4 రోజులు ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.అనవసర ప్రయాణాన్ని నివారించు కోవాలని తెలిపారు.నివాసితులు అనవసరమైన ప్రయాణాలను నివారించాలని సూచించారు. ముఖ్యంగా వరదలకు గురయ్యే ప్రాంతాలలో. ఇంటి లోపల ఉండడం మీ భద్రతను నిర్ధారించడంలో సహాయపడుతుందని అన్నారు. అత్యవసర సేవలు మరింత సమర్థవంతంగా పనిచేయడానికి అనుమతిస్తుంది.సమాచారంతో ఉండండి: స్థానిక వార్తా ఛానెల్‌లు, అధికారిక ప్రభుత్వ వెబ్‌సైట్‌లు,వాతావరణ యాప్‌ల వంటి విశ్వసనీయ మూలాల ద్వారా తాజా వాతావరణ నివేదికలు, వరద హెచ్చరికలతో అప్‌డేట్‌గా ఉండండని అన్నారు.అత్యవసర సంసిద్ధత: మీకు ఆహారం, నీరు, మందులు, ముఖ్యమైన పత్రాలు వంటి ముఖ్యమైన సామాగ్రి సురక్షితమైన మరియు అందుబాటులో ఉండే ప్రదేశంలో ఉన్నాయని నిర్ధారించుకోండి. సమీప ఎమర్జెన్సీ షెల్టర్‌లు, తరలింపు మార్గాలతో మిమ్మల్ని మీరు పరిచయం చేసుకోవలన్నారు. కమ్యూనిటీ విజిలెన్స్: మీ పొరుగువారి కోసం, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, ప్రత్యేక అవసరాలు ఉన్నవారి కోసం చూడలన్నారు.అవసరమైతే సహాయం అందించండి ఏదైనా అత్యవసర పరిస్థితిని వెంటనే అధికారులకు తెలపాలని కోరారు.భద్రత మొదటిది: వరదలు ఉన్న రోడ్లు లేదా తక్కువ స్థాయి వంతెనల వంతెనలను దాటడానికి ప్రయత్నించవద్దని అన్నారు.వరదనీటి లోతు వేగం మోసపూరితంగా, ప్రమాదకర



ం గా ఉండవచ్చని అన్నారు.ఏటూరునాగారం పోలీసులు స్థానిక అధికారులు, అత్యవసర సేవలతో కలిసి పరిస్థితిని పర్యవేక్షించడానికి సకాలంలో సహాయం అందించడానికి పని చేస్తున్నారని తెలిపారు.మా సంఘం యొక్క భద్రత, శ్రేయస్సు ను నిర్ధారించడంలో మీ సహకారం మరియు అప్రమత్తత చాలా కీలకం అని అన్నారు.ఏదైనా అత్యవసర పరిస్థితుల కోసం, దయచేసి స్థానిక పోలీసు స్టేషన్‌ను సంప్రదించండి లేదా ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ నంబర్ 100కి డయల్ చేయాలని చూచనలు చేశారు. అందరుసురక్షితంగా, అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం



**నూగూర్ వెంకటాపురం ఆగస్టు 13(జనంసాక్షి):** వెంకటాపురం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మండలంలో ఉన్న ప్రతి మహిళ స్వయం సహాయ సంఘంలో చేరాలని రాష్ట్రం ప్రభుత్వం ఈనెల 15 వ తారీకు నుండి 30 తేదీ వరకు పక్షోత్సవాలు మండలంలో నిర్వహిస్తుందని డిఆర్‌డిఏ , ఎస్ ఈ ఆర్ పి,ఏ పి ఎం కాల్వ అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి ప్రతి మహిళను స్వయం సహాయక సంఘంలో చేర్పిస్తామనిఅన్నారు.అలానే వృద్ధుల సంఘాలు, దివ్యాంగ సంఘాలు, కిషోర బాలికల సంఘాలు కొత్తగా ఏర్పాటు చేస్తామని వారు తెలియజేసారు. మహిళలు సంఘాల్లో చేరడం వలన తక్కువ వడ్డీకి రుణాలు వస్తాయనిఅన్నారు.రుణానికి వడ్డీ లేని రుణం(వి ఎల్ ఆర్) రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వర్తింప చేస్తుందని తెలియజేసినారు. సంఘంలో ఉన్న సభ్యురాలికి మరణం సంభవించినట్లయితే 2 లక్షల వరకు రుణ భీమా, 10 లక్షల వరకు ప్రమాద బీమా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలియజేశారు. ఈ సదవకాశాన్ని మండలంలో ఉన్నప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు పాయల నాగమణి,సిసిలు నరసయ్య, సమ్మయ్య, కుడికాలు వెంకటలక్ష్మి, కోటిపల్లి వెంకటలక్ష్మి, ఎంఎంఎస్ సిబ్బంది స్వప్న విఓఏలు, గ్రామ సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తుకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

• ఏఎస్ఐ మధుసుదన్



**చిట్యాల ఆగస్టు13(జనంసాక్షి):** విద్యార్థులు మత్తుకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని ఏఎస్ఐ మధుసుదన్, ఎంఈఓ కోడెపాక రఘుపతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సై శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ మధుసుదన్ మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సును నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఉన్నత చదువులు చదువు భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలిచి కన్న తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విద్యార్థుల చేత మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కానిస్టే బుల్స్ అస్లాం జాని, క్రాంతి కుమార్, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కర్ణాజి, ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యుగంధర్, లెక్చరర్లు తిరుమల రావు, శ్రీనివాస్, రమేష్, ఉమాదేవి, బాలకృష్ణ, ప్రధానోపాధ్యాయులు సూదం సాంబమూర్తి పాల్గొన్నారు.

## పనిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి సత్కారం

**భూపాలపల్లి, ఆగస్టు 13 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా సింగరేణిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే ఈ సంవత్సరంకుగాను తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు వివిధ గనుల నుండి, అదేవిధంగా వివిధ విభాగాల నుండి 14 మంది నీ ఎంపిక చేశారు, ఎంపిక చేసిన వారికి గురువారం ఆగస్టు 15 నాడు సింగరేణి ఫంక్షన్



హాల్ లో నిర్వహిస్తున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో వారికి సత్కరించి ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి చేత సర్టిఫికెట్స్ అందజేస్తారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారి వివరాలు కొలిపాక అజయ్ ఓర్ మెన్, సిద్ధ సమ్మయ్య సపోర్ట్ మాన్, ఎండి సర్వర్ మియా పంపు ఆపరేటర్, బర్ల రవీందర్ కోల్ కట్టర్, నల్లాల ప్రభాకర్ రెడ్డి సపోర్ట్ మాన్, గుడేపు ధర్మయ్య హాలార్ ఆపరేటర్, బండ అచ్యుత్ రెడ్డి ఫోర్ మెన్ ఎలక్ట్రిషన్, పందిరి సారంగం కోల్ కట్టర్, గండి నరేందర్ హెడ్ ఓర్ మెన్, ఆకుల మహేందర్ అసిస్టెంట్ చైన్ మెన్, ఎండి సలీం హెడ్ ఓర్ మెన్, బర్ల నారాయణ జనరల్ అసిస్టెంట్, మచ్చ శివకుమార్ సీనియర్ మైనింగ్ సర్దార్, అదేవిధంగా మిద్దపాక మురళి ట్రామార్‌కు కొత్తగూడెంలో నిర్వహించనున్న వేడుకల్లో సిఎండి చేతుల సర్టిఫికెట్ అందుకుంటారు. మెరిటోరియస్ విద్యార్థులుగా ఎంపికైన విద్యార్థులు వీ శ్రీలక్ష్మీ శివాని, పూజలక్ష్మి ఎంపిక అయ్యారు. ఈ విషయాన్ని సింగరేణి పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి ప్రకటనలో తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 13 (జనంసాక్షి):** స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ లో జరిగిన స్టేషన్ ఘనపూర్ మునిసిపాలిటీ పరిధిలోని చాగల్ కి చెందిన కీ.శే, చేపూరి నాగేశ్వర్ రావు కుమా రుని వివాహానికి మాజీ ఉపముఖ్య మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై నూతనవధూవరులను ఆశీర్వ దించారు .అనంతరం మడికొండలోని రెడ్డి కన్వెన్షన్‌లో జరిగిన గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ ఉనికిచర్లగ్రామా నికి చెందిన పెద్ది సుధాకర్ రెడ్డి కుమార్తె వివాహ వేడు కకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే మడికొండలోని సత్య సాయి కన్వెన్షన్ లో జరిగిన జనగామ జిల్లా డిడబ్ల్యుఓ వంగూరు ఫ్లోరెన్స్ పరిమళ కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి

• కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్



**చెన్నారావుపేట, ఆగస్టు 13(జనంసాక్షి):** నూతన రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని అమీనాబాద్ గ్రామంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా మోసం చేసిందని ఆయన అన్నారు.కొత్త రేషన్ కార్డుల జారీలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఎంతో మంది అర్హులైన కుటుంబాలు ప్రభుత్వ పథకాలకు అర్హులు కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం లో రేషన్ కార్డులు రావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.మండలంలో 600 కొత్త కార్డులు మంజూరయ్యాయని సుమారు 3000 కార్డులు కొత్తగా యాడ్ చేశారని తెలిపారు .త్వరలో మండల కేంద్రంలో అన్ని గ్రామాల లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర అశోక్, మాజీ వార్డు సభ్యులు మురహరి శంకర్, మొగులోజు దామోదర్, ఊరుగొండ వెంకన్న, మిల్కూరి దామోదర్ రెడ్డి, గుండెబోయిన రమేష్, సింగరబోయిన రాజు, బండి దిలీప్, అమ్మ ఆయిలుమల్లు, మేకల కుమారస్వామి, సింగరబోయిన కుమారస్వామి, మంద శ్రావణ్, ఊరుగొండ సంపత్, షేక్ ఇమామ్, అర్ష మహేందర్, బేతి విష్ణు, బేతి అశోక్, సముద్రాల మల్లయ్య, అమ్మ స్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

• మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు



**ములుగు/వెంకటాపూర్,ఆగస్ట్13(జనంసాక్షి):** మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా బుధవారం రోజున వెంకటాపూర్ మండలం లోని జవహర్ నగర్ గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ లో విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలన పై సమావేశం నిర్వహించడం జరిగింది.మోడల్ స్కూల్ కు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులందరినీ మాదక ద్రవ్యాల నిర్మూలన సమావేశంలో భాగస్వాములను చేస్తూ మాదకద్రవ్యాలు నిర్మూలనకై చేపడుతున్న చర్యలు అదేవిధంగా మాదకద్రవ్యాలు నిర్మూలనలో విద్యార్థుల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది.మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు అవగాహన వచ్చేల ఎస్ఐ తెలియ జేశారు. మాదకద్రవ్యాల నిర్మూలలకై విద్యార్థుల అందరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా వనమహోత్సవ కార్యక్రమం

**ఏటూరునాగారం,ఆగష్టు 13(జనంసాక్షి):** ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ ఏటూరు నాగారం ఆదేశాల మేరకు హెచ్ఎంటీసీ, రామన్నగూడెం ఎక్కెలలో అభివృద్ధి చేసే దానిలో భాగంగా హద్దులలో వెదురు మొక్కలను ఎంజి ఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా




రామన్నగూడెం లో (180) మొక్కలు మరియు ఎక్కెల లో (450) మొక్కలు నాటుటకు ఈ రోజు నుండి ప్రారంభించడం జరిగింది. రామన్నగూడెం మరియు ఎక్కెలలో ఉన్నటువంటి మొత్తం భూమిని (05) బ్లాకులుగా విభజించి పండ్ల మొక్కలు నాటుటకు అనగా మామిడి (04) రకాలు, సీతాఫలం, నిమ్మ, ఆయిల్ పామ్, ఆపిల్ బీర్, బత్తాయి, జున్ను పండ్లు, మునగ, జామా (03) రకాలు సపోటా పండ్ల మొక్కలను నాటుటకు ప్రణాళిక తయారు చేసి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ద్వారా అమలు చేయడం జరుగుతుంది.శ్రీనివాస్, ఎంపీడీఓ ఏటూరు నాగారం, యం సురేష్ బాబు, స్టాటిస్టికల్ అధికారి (ఓడీ), కుమారి కె. లావణ్య, హార్టికల్చర్ ఆఫీసర్ చరణ్ రాజ్, ఏపీవో, ఈజీఎస్ ,అనిత, టి.ఎ, సాంబశివ రావు, ఎఫ్ఏ, రమాదేవి పాల్గొన్నారు.

# గిరిజన సాంస్కృతిక వైభవానికి ప్రతికగా తీజ్ పండుగ

- తీజ్ వేడుకల్లో పాల్గొన్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

**గూడూరు, ఆగస్టు13(జనంసాక్షి):** గిరిజన సాంస్కృతిక వైభవానికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుంధని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో జరిగిన తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాటోతు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ గిరిజనులందరికి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన మహిళలు ఆనందంగా జరుపుకునే ప్రకృతి పండగ తీజ్,అని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు.తీజ్ పండగ సందర్భంగా గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని పాటలు పాడుతూ నృత్యం చేసిన మహిళలు గిరిజనులతో కలసి నృత్యం చేసిన హుస్సేన్ నాయక్. ప్రకృతిని ఆరాధిస్తూ గొప్పగా పూజించే గిరిజన సాంస్కృతిక పండగ తీజ్ ఉత్సవాల్లో పాల్గొనటం సంతోషంగా ఉందని,శ్రావణ మాసంలో గిరిజన మహిళలు అంతా కలిసి ఘనంగా నిర్వహించుకునే తీజ్ పండుగ గిరిజన సాంస్కృతిక వైభవానికి నిదర్శనం అన్నారు. ప్రకృతి తమను చల్లగా చూడాలని కోరుకున్నారు.



పూలను ప్రకృతిని ఆరాధిస్తూ పండుగలు జరుపుకోవటం మన సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నంగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్,తీజ్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు ధర్మానాయక్,వాంకుడోత్ కొమ్మలు,కార్యదర్శి బాలునాయక్ ,కోశాధికారి గోపీనాథ్ ,గిరిజన పూజారులు వాల్యనంద స్వామి పాల్గొన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి మృతి



**కాసిపేట ఆగస్టు 13 (జనంసాక్షి):**కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమ గూడెం ఇందిరమ్మ కాలనీ కి చెందిన మహమ్మద్ రంజన్ (41) అప్పుల బాధ భరించలేక ఆత్మహ్యాత కు పాల్పడ్డారు. కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. మహమ్మద్ రంజాన్ లారీ నడుపుతూ కుటుంబా న్ని పోషిస్తున్నాడని, ఈ మధ్యనే కొత్త లారీ కొనుగోలు చేసినట్లు చెప్పారు. లారీ కొనుగోలుతో అప్పులపాలై, మంగళవారం లారీ కిరాయి కి వెళ్లి వస్తుండగా శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో లారీకి యాక్సిడెంట్ అయిందని, ఇంటికి వచ్చి తన కుటుంబ సభ్యులతో చెప్పి బాధపడి, రాత్రి పడుకొన్నారు. ఇప్పటికే అప్పులతో బాధపడుతున్న రంజాన్, లారీ ఆక్సిడెంట్ కావడంతో మరింత అప్పుల పాలవుతానని మానసికంగా కృంగిపోయి, జీవితం మీద విరక్తి చెంది బుధవారం ఉదయం తన ఇంటి ముందు ఉన్న రేకులకు తన లుంగితో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. తన కుమారుడు మహమ్మద్ హసన్ బాబా దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

# ఉద్యాన నర్సరీ చెట్ల బహిరంగ వేలంలో రూ. 7.05వేలు ఆదాయం



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 13, (జనంసాక్షి):** మంచిర్యాల జిల్లా భీమారం లోని ఐటిడిఎ ఉద్యాన నర్సరీ లో ని వివిధ రకాల చెట్లను బుధవారం బహిరంగ వేలం వేయగా రూ. 7,05,000/- ఆదాయం వచ్చినట్లు ఐటిడిఎ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారిణి శ్రీమతి ఖుష్బూ గుప్తా తెలిపారు.ఈ సందర్భంగా ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారిణి శ్రీమతి ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ....వేలంద్వారా వచ్చిన ఆదాయం తో నర్సరీ ని బలోపేతం చేయటానికి అవసరమైన చర్యలు తీస్కుంటున్నామని దీనిలో భాగంగా మామిడి, సపోటా చెట్ల ను ఒక మీటర్ ఎత్తులో నరికి మళ్ళీ అంట్లు కట్టనున్నామని తెలిపారు.మామిడి, సపోటా చెట్ల తో పాటు వెదురు, సరుగుడు, దుర్సినం, అశోక, తుమ్మ, ఆయిల్ పామ్, వేప, చింత, నేరేడు, ఉసిరి మొదలైన చెట్లు ఉన్నాయని, వీటిని నరికి మొద్దులను తీస్కొని పోవటానికి ఈరోజు



భీమారం ఉద్యాన నర్సరీ లో బహిరంగ వేలం నిర్వహించినట్లు తెలిపారు.బహిరంగ వేలంలో తొమ్మిది మంది స్థానికులు, వ్యాపారస్తులు పోటాపోటీగా వేలం లో పాల్గొన్నారని తెలిపారు.చివరివరకు వేలంలో పోటా పోటీగా పాల్గొని రూ. 7,05,000/ లకు భీమారంకు చెందిన ఆకుదారి బాబు వేలంలో చెట్లు దక్కించుకున్నారు. వేలం పాట కార్యక్రమంలో వేలంపాట కమిటీ సభ్యులు (ఐటీడీఎ అధికారులు) ప్రాజెక్ట్ ఉద్యాన అధికారి నర్సయ్య, ఉద్యాన అధికారి సందీప్ కుమార్, మంచిర్యాల జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జనార్దన్, ఐటీడీఎ పరిపాలన అధికారి దామోదర స్వామి, ఫారెస్ట్ డిప్యూటీ రెంజర్ సుధాకర్, బీట్ ఆఫీసర్ అంజిత్, నర్సరీ సిబ్బంది రాజేంద్ర ప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

## ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్

- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచన




**భీమిని ఆగస్టు 13(జనంసాక్షి):** భీమిని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం మంచిర్యాల జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈతనిఖీలో భాగంగా ఆసుపత్రిలోని పలు రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నేషనల్ ప్రోగ్రామ్స్ ఎంసిహెచ్, ఎన్సిడి టీబీ యూ ఐపి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య ఉప కేంద్రాల్లో పని చేస్తున్న ఏఎన్ఎంలు విధులను సక్రమంగా నిర్వహించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు .వర్షాకాలం వర్షాలు కురుస్తున్న దృష్ట్యా స్వచ్ఛమైన నీటిని సేవించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలు గ్రామాల్లో అందుబాటులో ఉంటూ ప్రజలకు అవసరమైన మందులను అందించాలని ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల అప్రమత్తంగా ఉండాలని కానుపులు ఎక్కువగా ఆరోగ్య కేంద్రంలో జరిగేలా చూడాలని వైద్యాధికారికి సూచించారు. మరియు ఫిజియోథెరపీ డాక్టర్ ఆసుపత్రి సిబ్బందికి ఫిజియోథెరపీ వై అవగాహన కల్పించారు ఇందులో ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్ జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ వైద్యాధికారి డాక్టర్ ఈ అనిల్ కుమార్ సిహెచ్ఓ పుట్ట సత్తయ్య జలపతి శ్రీనివాస్ ఇందిరా ఉమా శంకర్ ఆశా కార్యకర్తలు ఉన్నారు.

# పాలకుర్తిలో వైభవంగా పోచమ్మతల్లి బోనాలు

- భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలతో బోనాలు సమర్పించిన ఆడపడుచులు
- బోనం ఎత్తిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి
- అశేష భక్తజన సందడితో కిటకిటలాడిన పోచమ్మ తల్లి ఆలయ ప్రాంగణం

**పాలకుర్తి, ఆగస్టు 13 (జనంసాక్షి):** పాలకుర్తి మండల కేంద్రంలోని పోచమ్మ కాలనీలో కొలువై ఉన్నటువంటి గ్రామ దేవత శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి బోనాల పండుగ అంగరంగ వైభవంగా కనుల పండుగగా జరిగింది, అమ్మవారికి ఆడపడుచుల బోనాలతో యువతీ యువకుల నృత్యాలతో బైండ్ల రాజుల విన్యాసాలతో ప్రత్యేక పూజలతో దేదీప్యమానమైన వెలుగులతో ఆలయ ప్రాంగణ మంతా కూడా భక్తజనంతో కిక్కిరిసిపో యింది, భక్తులు ప్రత్యేకంగా తయారు చేసిన మట్టి కుండను పసుపు కుంకుమ వేపాకు తో ప్రత్యేకంగా అలంకరణ చేసిన బోనాన్ని చెల్లించి, బెల్లం నైవేద్యాలు, అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు, మహిళలు పెద్ద ఎత్తున డప్పు చప్పుళ్ల మధ్య శివసత్తుల పూనకా లతో నృత్యాలు చేసుకుంటూ అమ్మవారికి బోనం మొక్కులు చెల్లించు కున్నారు, అమ్మ పోచమ్మ తల్లి



మమ్మల్ని చల్లంగా చూడు మా పిల్ల పాపల్ని పాడిపంటలని కాపాడాలని, మొక్కి ప్రత్యేక పూజలు నిర్వహించారు, పోచమ్మ తల్లికి టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి బోనాన్ని సమర్పించారు, బైండ్ల కళాకారుల కథలతో, భవాని పూజారమ్మ జ్యోతిష్యం, శివసత్తుల పూనకాలతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది, గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఆలయంలో భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు, భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## జిఎం కార్యాలయ ఉద్యోగులచే మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ



**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** ఏరియాలోని జిఎం కార్యాలయంలో మాదక ద్రవ్య వినియోగ వ్యతిరేక దినం సందర్భంగా ఎస్ఒటు జిఎం సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఒటు జిఎం సత్యనారాయణ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యానికి,కుటుంబ సమైక్యతకు,సమాజానికి అపార నష్టం కలిగిస్తుందని ఉద్యోగులు,యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి,ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలి అని సూచించారు.అనంతరం ఉద్యోగులు మాదక ద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని,నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని,డ్రగ్స్ అమ్మకం,కొనుగోలు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని,డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయడం జరగింది.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సాంబశివరావు,డీజిఎం సివిల్ ఆనంద్ కుమార్,పర్చేస్ అధికారి చంద్రశేఖర్,సర్వే అధికారి నర్సింగరావు,సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి,ఫైనాన్స్ అధికారి నరేష్,ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్ సినియర్ పిఒ కాంతారావు,జిఎం కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ లేక విద్యార్థులు ఉన్నతవిద్యకు దూరం

**నేరడిగొండ ఆగస్టు13(జనంసాక్షి):** స్థానిక విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకుండా అదిలాబాద్ జిల్లాకు యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా వైస్ చైర్మన్ రాథోడ్ సందీప్ యువత సాబ్లే సంతోష్ సింగ్‌లు అన్నారు. బుధవారం రోజున మండల తహసీల్దార్ సయ్యద్ అబ్దుల్ కలీంకి వినతిపత్రం అందజేసి యూనివర్సిటీ ఏర్పాటు అత్యవసరమని గ్రాడ్యుయేషన్ విద్యార్థులు కోరారు.ఈ సందర్భంగా రాథోడ్ సందీప్ మాట్లాడుతూ మా అదిలాబాద్ జిల్లాలో యూనివర్సిటీ లేకపోవడం వలన విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లి ఆర్థిక, భద్రతా వసతి సమస్యలను ఎదుర్కొంటు ఉన్నత విద్యకు దూరమై పలువురు విద్యార్థులు చదువును మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు జరిగితే నాణ్యమైన విద్య అందించబడటమే కాకుండా,స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి,జిల్లా అభివృద్ధి



వేగవంతమవుతుందని, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల చైర్మన్ నర్సింగ్ దాస్ వైస్ చైర్మన్ సతీష్ కోఆర్డినేటర్ కృష్ణ విద్యార్థి యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

- **మత్తు నిషేధిత పదార్థాలకు దూరం ఉండాలి**
- **ములుగు జిల్లా రవాణా శాఖ అధికారి బారగడి శ్రీనివాస్**



**ములుగు బ్యూరో,ఆగస్ట్13(జనంసాక్షి):** ములుగు జిల్లా రవాణా శాఖ జిల్లా అధికారి బారగాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిరోధక అవగాహన కార్యక్రమంను జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది.రవాణా శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,యువతకు సూచించారు.గంజాయి అలాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్నా వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని జిల్లా రవాణా శాఖ అధికారి తెలిపారు.సమావేశానికి హాజరైన వారందరితో నేను మాదక ద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని,నేను డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని,డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు,అక్రమ రవాణా చేసే వ్యక్తులు సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగాస్వామి ని అవుతానని ప్రతిజ్ఞ చేయుచున్నాను.యువత తో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించినారు.కార్యక్రమంలో రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కొయ్యూరు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ

- **పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా కల్పించాలి**
- **జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**




**మల్హర్, ఆగస్టు 13(జనంసాక్షి):** ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు భరోసా కల్పించే విధంగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖేరే అన్నారు. బుధవారం వార్షిక తనిఖీలో భాగంగా కొయ్యూరు పోలీసు స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ సిబ్బంది పనితీరును, వివిధ రికార్డ్స్ పరిశీలించడంతో పాటు, వివిధ ఫిర్యాదులపై చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్‌లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, కోర్ట్‌లో పెండింగ్‌లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, సమస్యత్మక గ్రామాల వివరాలు, ట్రబుల్ మాంగర్స్, వివరాలను కొయ్యూరు ఎస్ఐ నరేష్‌ను అడిగి తెలుసుకున్నారు .అనంతరం ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని ,సమస్య తో పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని భరోసా వారిలో కలిగించాలన్నారు. నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే పోలీసులు వేగంగా స్పందించాలని, రానున్న స్థానిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టాలని, అలాగే అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి,పటిష్ట చర్యలు తీసుకోవాలనీ ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, సీఐ నాగార్జున రావు, ఎస్ఐలు మహేంద్ర కుమార్,రజన్ కుమార్, సీసీ ఫసీ, పాల్గొన్నారు.

# భారీ వర్షాలానేపథ్యంలో రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **పశు వైద్యాధికారి డాక్టర్ మాలతి రెడ్డి**

**భీమదేవరపల్లి:ఆగస్టు13(జనంసాక్షి):** రానున్న మూడు రోజులలో రాష్ట్ర వాతావరణ శాఖ భారీ వర్షలా నేపథ్యంలో ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యాధికారి డాక్టర్ మాలతి రెడ్డి పేర్కొన్నారు.భీమదేవరపల్లి మండలం పశు వైద్యధికారి డాక్టర్ మాలతి రెడ్డి బుధవారం మాట్లాడుతూ రానున్న మూడు రోజులలో భారీ వర్షలా నేపథ్యంలో రైతులు,పశు పోషకులు,మేకలు,గొర్రెల కాపరులకు ముఖ్యంగా వర్ష విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలు,మీ పశువుల కోసం ఎత్తైన ప్రదేశాలలో సురక్షితమైన షెల్టర్లను ఏర్పాటు చేసుకోవాలి అన్నారు.పశువులకు శుభ్రమైన మేత,శుభ్రమైన నీరు అందుబాటులో ఉంచుకోవాలి ముందు జాగ్రత్తగా సమీపంలోని పశు వైద్యుడి మొబైల్ నెంబర్ తెలుసుకొని సిద్ధంగా ఉంచుకోవాలి,మీ ప్రాంతంలో వరదలు వచ్చినప్పుడు,పశు వులను వీలైనంత త్వరగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు.మేత కోసం మేకలు,గొర్రెలను వాగులు,నదీ తీర ప్రాంతాలకు తీసుకుని వెళ్లకూడదని పేర్కొన్నారు.



పిడుగుపాటు,ఉరుములు,మెరుపులు వచ్చేటప్పుడు పశువులను చెట్ల కింద కాకుండా సురక్షిత మైన షెడ్లలో ఉండాలి.పశువులు రైతులు,కూలీలు ఉరుములు,మెరుపులు వచ్చేటప్పుడు చెట్ల క్రింద ఆశ్రయం పోందకూడదు రైతులు,గొర్రెల,మేకలు కాపరుల దగ్గర ఉన్న మొబైల్ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేయాలి.వాటిని దూరంగా ఉండాలి విద్యుత్ స్తంభాలు,తీగలకు దూరంగా ఉండాలి,నీటి వనరులకు దూరంగా ఉండాలి,పశు వులను గుంపులుగా కాకుండా విడివిడిగా ఉంచడం మంచిదన్నారు.వర్షాకాలంలో పశుసంపద ప్రాణనష్టం జరగకుండా రైతులు జాగ్రత్తగా ఉండాలని ఆమె కోరారు.

# దారి మూసేస్తే ఆందోళన తప్పదు



**ఖానాపూర్ ఆగస్టు 13 (జనంసాక్షి):** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఇన్ గేట్ దారి ప్రహరీ పేరుతో పూర్తిగా మూసివేస్తే ఆందోళనలు తప్పవని సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు నందిరామయ్య అన్నారు. బుధవారం ఆర్టీసీ బస్టాండ్ ఇన్ గేట్ వద్ద నిర్మిస్తున్న ప్రహరీ గోడ నిర్మాణాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం నూతన్ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుక్య రమేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు నాగెల్లి నరసయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు డాకూర్ తిరుపతి లతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నందిరామయ్య మాట్లాడారు. కాంపౌండ్ వాల్ కు ఇన్ గెట్ దారి కోసం 20 ఫీట్ల స్థలం వదిలి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. గత మూడు దశాబ్దాలకు పైగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రావడానికి వీలుగా ఉన్నటువంటి దారిని మూసివేసి ఒక మనిషి నడవడానికి మాత్రమే ఉపయోగపడే గేటు పెట్టడాన్ని వామపక్షాల ఆధ్వర్యంలో వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేటటువంటి పనులను చేయాలని, పట్టణ ప్రజలు చెబుతున్న వినకుండా ఆర్టీసీ యాజమాన్యం ఏకపక్షంగా వ్యవహరించడం ఏమాత్రం సరి కాదని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు, పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు చైర్మన్ బెల్లయ్య



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(జనంసాక్షి):** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ (ట్రైకార్) బెల్లయ్య నాయక్ ను నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పా ట్లు చేయాలని ప్రభుత్వం సూచించింది. వేడుకల కార్యక్రమములో జాతీయ పతాక ఆవిష్కరణ, గౌరవ వందనం, సాంస్కృతిక ప్రదర్శనలు, విశిష్ట సేవలకుగాను అధికా రులకు, ప్రజలకు పురస్కారాల ప్రధానం వంటి కార్యక్రమాలు నిర్వహించ నున్నా రు. కాగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు బెల్లయ్య ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.

## స్వతంత్ర సమరయోధురాలు మోకిడి మల్లమ్మ కన్నుమూత



**భీమదేవరపల్లి:ఆగస్టు13(జనంసాక్షి):** భీమదేవరపల్లి మండలంముత్తారం గ్రామానికి చెందిన.స్వాతంత్ర్య సమర యోధుడుమోకిడి రాజేశ్వరరావు సతీమణి మోకిడి మల్లమ్మ బుధవారం వారి స్వగృహంలో స్వర్గస్తులయ్యారు. ఆమె వయస్సు సుమారు 95 సం.లు. దేశ స్వాతంత్ర్య సమరంలో,ముఖ్యంగా తెలంగాణ సాయుధ పోరాట సమయ ంలో ప్రజలకు చైతన్యం కల్పించడంలో రాజేశ్వరరావు, మల్లమ్మ కీలక పాత్ర పోషించారు.పోరాట దశలో ఇద్దరూ కలిసి పల్లె పల్లె తిరిగి రైతులకు,కూలీలకు చైతన్యం కల్పించారు. ఆ కాలంలో ఎదురైన అణచివేతలతో పాటు, బ్రిటిష్ పాలనలోని అన్యాయాలపై గళమెత్తారు.మల్లమ్మ మరణవార్త తెలుసుకున్న ప్రాంతీయ ప్రజలు ,కుటుంబ సభ్యులు,స్నేహితులు, స్వాతంత్ర్య సమర స్ఫూర్తిని గౌరవించే కార్యకర్త లు పెద్ద ఎత్తున విచారం వ్యక్తం చేస్తున్నారు. గురువారం అంత్యక్రియలు వారి స్వగృహ ం ముత్తారంలో నిర్వహించనున్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**సారంగాపూర్,ఆగస్టు13(జనంసాక్షి):** మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని నేతాజీ పబ్లిక్ స్కూల్ ప్రధాన ఆచార్యులు రెగుంట గంగాధర్ అన్నారు. జాతీయ మాదకద్రవ్య నివారణ దినోత్సవం సంద ర్భంగా పాఠశాలలో విద్యార్థులతో బుధవారం అవగాహనా కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. సందర్భంగా మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి , టోల్‌ఫ్రీ నెంబర్ 14500 లేదా సమీపంలో పోలీస్ వారికి ఫోన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్



**నర్సంపేట ఆగస్టు 13 (జనంసాక్షి):** నర్సంపేటలోని రామకృష్ణ జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాచర్ల రమేష్ గౌడ్ మరదలు రాజుపేట గ్రామం కీ.శే.కోతి స్వామి–అరుణ గౌడ్ దంపతుల కూతురు రచన –అబిలాష్ గౌడ్ ల వివాహం సత్యం ఫంక్షన్ హల్ లో బుధవారం జరిగింది.ఈ వివాహ వేడుకకు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై నూతన వాదూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ డివిజన్ అధ్యక్షులు, మల్లంపల్లి గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి కందుల శ్రీనివాస్ గౌడ్, రాజుపేట గౌడ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి సురేష్ గౌడ్,కోతి వెంకటేశ్వర్లు గౌడ్,నర్సంపేట గౌడ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్ కక్కెర్ల అశోక్ గౌడ్, మల్లంపల్లి గౌడ సంఘం మాజీ అధ్యక్షులు కక్కెర్ల రాజు గౌడ్,కక్కెర్ల రాజు గౌడ్, మాజీ కోశాధికారి కక్కెర్ల కుమారస్వామి గౌడ్, కక్కెర్ల రాములు గౌడ్ హాజరైనారు.

# వరద ముంపు ప్రాంతాల్లో అప్రమత్తం

పరిస్థితి నియంత్రణలో ఉందని ఇందుకు శాశ్వత పరిష్కారం గా భద్రకాళి బండ్ ప్రాంతం లో ముంపు సమస్య కు శాశ్వత పరిష్కారం కొరకు నిర్మాణ పనులతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రానున్న 72 గం.లు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అధైర్య పడవద్దని భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతికూల పరిస్థితుల నేపధ్యం లో ఆయా ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని, ఆహారం తో పాటు మెడిసిన్స్ సౌకర్యాలు కల్పించడం జరిగిందని స్థానికులకు సూచించారు. అలాగే కచ్చా నాలా తీస్తున్న ప్రాంతాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేస్తూ నాలాలు ఎవరైనా కబ్జా చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుమారు 30 కోట్ల రూపాయలతో ప్రణాళిక సిద్ధం చేసి గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి నిధులు తీసుకువచ్చి శాశ్వతంగా వర్షం ముంపునకు గురి కాకుండా 158 కోట్లతో నిర్మాణాలు చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ మండలంలోని ఎన్టీఆర్ నగర్, సంతోషిమాత, బృందావన్ కాలనీలు కొంత వర్షానికే ప్రతి ఏట మునిగిపోవడానికి గల కారణాలను ఇరిగేషన్, కుడా బల్దియా అధికారులతో కలసి పర్యవేక్షించడం జరిగిందని, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. భద్రకాళి వెనుక భాగంలో 2018 లో నిర్మించిన రిటైనింగ్ వాల్ ను, కన్వెన్షన్ వద్ద గల భద్రకాళి కట్టను కూడా ఈ సందర్భంగా వారు పరిశీలించారు. దీనిని బలోపేతం చేయుటకు చర్యలు తీసుకొంటామని అన్నారు. 14 వ డివిజన్లో ఎస్సార్ నగర్, సాయి గణేష్ కాలనీ లలోని వరద నీరు సాఫీగా వెల్లకపోవడానికి గల కారణాలు తెలుసుకొని రోడ్డు కిరువైపులా ఉన్న అనధికారిక ఆక్రమణలను తొలగించాలని బల్దియా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన – సారయ్య,బల్దియా ఎస్ఈ మహేందర్, ఈఈ సంతోష్ బాబు, తహసీల్దార్ ఇక్బాల్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కుప్పకూలిన పూరి గుడిసె

సారయ్య భార్య 5 సంవత్సరాల క్రితం చనిపోగా ఇద్దరు కూతుళ్లకు పెళ్లికావడంతో వారు అత్తగారిల్లలో ఉంటున్నారు. బధవారం ఉదయం సారయ్య ఇల్లు కూలిపోయినట్లు గమనించిన గ్రామస్తులు కూలిన ఇంటి కిందపడి సారయ్య చనిపోయి ఉంటాడని వెతుకుతుండగా బాత్రూంలో సొమ్మసిల్లి ఉండడాన్ని గమనించిన గ్రామస్తులు సారయ్యను బయటకు తీసుకోవచ్చారు.

## ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఉరివేసుకుని ఆత్మహత్య

**నెరడిగొండ ఆగస్టు13(జనంసాక్షి):**ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది.బుధవారం రోజున స్థానిక ఎస్ ఐ ఇమ్రాన్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన సోలంకి శ్రీకాంత్(26) కుటుంబ పోషణకు ఆర్థిక ఇబ్బందులు భరించలేక పోవడంతో ఆత్మహత్య చేసుకున్నాడు.తీజ్ ఉత్సవాల నిమిత్తం భార్య బంధువుల ఇంటికి వెళ్లగా,ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకోలేని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు విచారణ జరిపి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బెంచీల విరాళం



**ఖానాపూర్ ఆగస్టు 13 (జనం సాక్షి) :** మండలంలోని బావా పూర్(ఆర్) మం డలం ప్రజా పరిషత్ పాఠశాలకు రెండు బెంచీ లను ఆ గ్రామ వి డి సి అధ్యక్షుడు పవన్ విరాళంగా అందజేశారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పవన్ మాట్లాడారు. విద్యార్థుల సౌకర్యార్థం బెంచీ లను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయుడు, తదితరులు ఉన్నారు.

## తీజ్‌ను జాతీయ పండుగగా గుర్తించేందుకు కృషి

ఆటపాటలతో ఘనంగా పూజించు కుంటూ వస్తున్నారని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న బంజారా లు లంబాడీలు తీజ్ పండుగలను జరుపుకోవడం ఆనవాయితీ అని తీజ్ పండుగను జాతీయ పండుగగా గుర్తించేందుకు రాష్ట్రపతి మూర్మ దేశప్రధాని నరేంద్ర మోడీ గారిని కోరుతానని ఈసందర్భంగా వారు పేర్కొన్నారు.

వరంగల్ పిటిసి సిఐ బానోత్ కాశీరాం నాయక్ మాట్లాడుతూ లంబాడి (బంజారా) సమాజం తమ మూలాలను, ఆచారాలను కాపాడుకోవాలన్నారు. బంజారా జాతి సంప్రదాయ పరిరక్షణ మాత్రమే కాదు తీజ్ పండుగ బంజారాలు ప్రకృతి పూజారులు అనే భావనకు పునాది, ఐక్యతకు ప్రతీక అని మన గుర్తింపుని, గౌరవాన్ని, పూర్వీకుల జీవన విధానాన్ని, ప్రకృతి పట్ల భక్తి శ్రద్ధలతో గౌరవాన్ని, కుటుంబ బంధాలను ప్రతిబింబిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో తీజ్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఆంగోత్ ధర్మానాయక్ కార్యదర్శి బాలు నాయక్ భరత్ నాయక్ మోతిలాల్ నునావత్ రమేష్ నాయక్ వాంకుడోత్ కటార్ సింగ్ గోపీనాథ్ కొమ్మలు నాయక్ సురేష్ నాయక్ రాంబాబు నాయక్ వీరన్న వివేకానంద పూజారులు వాల్యానంద గురుస్వామి పులియా సాదు పద్మా బాయ్ గిరిజన లంబాడి విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మాధకద్రవ్యాల నిర్మూలన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

**కలెక్టర్ వెంకటేష్**




**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 13 (జనం సాక్షి) :** సమాజంలో మాదక ద్రవ్యాల నిర్మూలన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ వెంకటేష్, ఎస్పీ కాంతిలాల్ బాటిల్ అన్నారు. గురువారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "నశాముక్త భారత్ "కార్యక్రమం సందర్భంగా మాదకద్రవ్యాల నిర్మూలపై వారు మాట్లాడారు . మాదక ద్రవ్యాలు ( డ్రగ్స్) అక్రమంగా రవాణా చేసిన, అమ్మిన, తయారుచేసిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు. మాదక ద్రవ్యాల రహిత సమాజంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ఎవరైనా అక్రమంగా డ్రగ్స్ దందా కొనసాగించినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులు, పోలీస్ సిబ్బంది మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేశారు.

### మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన అవసరం

సమాజంలో మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్ఫలితాల గురించి విద్యార్థులకు అవగాహన ఎంతో అవసరమని కాగజ్ నగర్ డి.ఎస్.పి రామానుజన్ అన్నారు. బుధవారం కాగజ్ నగర్ పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై జరిగిన కార్యక్రమానికి డి.ఎస్.పి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఒక్కసారి డ్రగ్స్ బారిన పడితే జీవితాలు నాశనం అవుతాయని అన్నారు. డ్రగ్స్ వినియోగం, వాటిని ప్రోత్సహించిన, రవాణా చేసిన చట్టపరంగా చట్టపరంగా నేరమని తెలిపారు.

## రక్త దానానికి యువత మరింత ముందుకు రావాలి

**బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్**

**బోథ్,ఆగస్టు 13(జనంసాక్షి) :** రక్తదానానికి యువత మరింత ముందుకు రావాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. బుధవారం బోథ్ మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త సొసైటీ డైరెక్టర్ చట్ల ఉమేష్ జన్మదిన సందర్భంగా స్థానిక పరిచయ గార్డెన్లో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాలకు చెందిన యువజన సంఘాల సభ్యులు 130 యూనిట్ల రక్తదానం చేశారన్నారు. ప్రాణపాయ స్థితిలో ఉన్నవారికి రక్తం ఎంతో అవసరమని యువత రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోను కొనసాగించి నియోజకవర్గంలోని మంచి కార్యక్రమాలు చేద్దామని అందరూ భాగస్వాములు కావాలని కోరారు.కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ చైర్మన్



బొడ్డు గంగారెడ్డి,బోథ్ సిఐ వెంకటేశ్వర రావు, ఎస్సై శ్రీ సాయి,కాంగ్రెస్ ప్రతినిధి చంటి,బోథ్ వి డి సి అధ్యక్షులు పోతున్న, కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల యువకులు తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముస్తాబైన కలెక్టర్ కార్యాలయం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం రంగురంగుల విద్యుత్ వెలుగులతో ముస్తాబైంది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కార్యక్రమాలను అంగరంగవైభవంగా నిర్వహించేందుకు అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు రెండురోజుల ముందు నుండే ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టరేట్ లో రంగరంగుల విద్యుదీపాలంకరణ చేయడంతో రంగుహంగులతో కార్యాలయం మెరిసిపోతుంది.

## లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు

కన్నెపల్లి మండలం సాలిగాం గ్రామం లోనికి చేరిన పాల్వాయి పురుషోత్తం రావు ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ పరిస్థితిని పరిశీలించి ప్రమాద స్థాయిలో ఉన్న ఇండ్ల ప్రజలను పునరావాసంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలకు తరలించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణలో భాగంగా బ్లీచింగ్, ఫాగింగ్ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి భీమిని మండలం చిన్న తిమ్మాపూర్ గ్రామంలోని ఎర్రవాగు లోనికి బ్యాక్ వాటర్ స్థితిని పరిశీలించి, 3 ఇండ్ల ప్రజలను ప్రభుత్వ పాఠశాలకు తరలించి పునరావస చర్యలు చేపట్టారు. రాజారాం గ్రామంలో భీమిని – బిట్టర్ పల్లి గ్రామాల మధ్య దెబ్బతిన్న రహదారి, కల్వర్టు లను పరిశీలించి వెంటనే మరమ్మత్తులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భీమిని మండలంలోని ఖర్జీభీం పూర్ గ్రామంలో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంచాయితీ రాజ్ రోడ్డు, వంతెనను పరిశీలించి వెంటనే పనులు చేపట్టాలని పంచాయితీ రాజ్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత వర్ష పరిస్థితులలో అధికార యంత్రాంగం అహర్నిశలు ప్రజా సంక్షేమం దిశగా చర్యలు తీసుకుంటుందని, అవసరమైన ప్రాంతాలలో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, గర్భిణుల సంక్షేమ దృష్ట్యా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో వరద నీరు, అవాంఛనీయ ఘటనలు జరిగినట్లయితే వెంటనే కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని, ప్రజల రక్షణ కోసం తక్షణ సహాయ చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు విద్యార్థులు బానిసలు కావద్దు

**డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుధాకర్**

**నిర్మల్ రూరల్, ఆగస్టు13 (జనం సాక్షి) :** విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని నిర్మల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుధాకర్ తెలిపారు. నషా ముక్త భారత్ అభియాన్ మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం డిగ్రీ కళాశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్, గంజాయి,మద్యం మత్తులో పడి జీవితాలను నాశనం చేసుకోదని ఆయన తెలిపారు.అదేవిధంగా ఎక్కడైనా ఎవరైనా మాదకద్రవ్యాలు వినియోగం చేస్తే వెంటనే ప్రభుత్వ అధికారులకు తెలియజేయాలని, డ్రగ్స్ వినియోగ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉప ప్రిన్సిపల్ యు.గంగాధర్, అధ్యాపకులు డాక్టర్ డి. హేమలత,డాక్టర్ టి.శ్రీనివాస్, డాక్టర్ ఎమ్.రజిత,కే.సూర్య సాగర్, జి.సుభాష్, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు

# గొల్ల బుద్ధారం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- ఎమ్మెల్యే సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మ..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** గొల్ల బుద్దారం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మలు కోరారు. బుధవారం చికెన్ పల్లి గ్రామంలో నీటి మునిగిన ఇళ్లను, గొల్ల బుద్దారం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం కురిసిన వర్షాలకు చికెన్ పల్లి గ్రామంలో ఇళ్లలోకి నీరు చేరిన కుటుంబాల సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక కేటగిరి క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు



చేయిస్తామని తెలిపారు. రహదారిపై వరద నీరు చేరకుండా కల్వర్ట్ ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పాఠశాలలో వర్షపు నీరు చేరకుండా తీసుకోవాల్సిన చర్యలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పీఆర్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న వంటశాల నిర్మాణం పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సౌకర్యాల కల్పనపై విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వంటమనిషి మా పట్ల దురుసుగా వ్యవహరిస్తుందని, మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించట్లేదని తెలుపగా తక్షణమే వంట మనుషులను తొలగించాలని విద్యాశాఖ అధికారికి సూచించారు. 400 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్య నభ్యసించడం, గత సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డిని, ఇతర ఉపాధ్యాయులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ రమేష్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈఓ రాజేందర్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## జానపద పురస్కారాల పోస్టర్ ఆవిష్కరణ

**భూపాలపల్లి, ఆగస్టు 13 (జనం సాక్షి):** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ అంజలి మీడియా గ్రూప్ అందరి టీవీ ఆధ్వర్యంలో ఓరుగల్లు జానపద కళాశిఖరాలు వరంగల్ శంకర్ సారంగపాణిల స్మరణలో ఫోక్ ఫెస్టివల్ 2025 జానపద పురస్కారాల కార్యక్రమం ఈనెల 21వ తేదీన హన్మకొండ కాళోజీ కళాక్షేత్రంలో జరగనుంది. తెలంగాణ కళారంగ చరిత్రలో మైలురాయిగా నిలిచే ఈ కార్యక్రమం నిర్వహణలో భాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రం, అంబేద్కర్ సెంటర్ లో జరిగిన ఈపోస్టర్ విడుదల కార్యక్రమం స్థానిక కళాకారులు, కళాభిమానులు కళాపోషకులు వివిధ సంఘాల నాయకుల సమక్షంలో జరిగింది. మొట్టమొదట జానపద కళా రంగాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన ఓరుగల్లు కళ కెరటాలైన వరంగల్ శంకర సారంగపాణిలను ఈ సభలో స్మరించుకోవడం వారి స్మారక అవార్డులు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమ ఇంచార్జి గా హాజరైన గోల్కొండ బుచ్చన్న, కళాకారులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి,సీనియర్ కళాకారులు కొలుగూరి సంజీవ, డాక్టర్ వెన్నెల శ్రీనాథ్, పుల్యాల నరేష్, దుప్పటి రవి, కమ్మల ప్రవీణ్ కుమార్, కందుకూరి బ్రహ్మాచారి, పుల్ల ప్రతాప్, రేలా కుమార్, చింతల లక్ష్మీనారాయణ దప్పు, కాస స్వాతి, నోముల శ్రీనివాస్, గాజుల భిక్షపతి, పుల్యాల తిరుపతి దోర్నాల రాజేందర్, ఎర్ర సూర్య, నేర్పటి అశోక్, మంద కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ వేడుకలు..



**పెద్దవంగర ఆగస్టు 13(జనం సాక్షి) :** బోనాల పండుగ ఉత్సవాలు బుధవారం మండల కేంద్రంతో పాటు చిన్నవంగర, వడ్డేకొత్తపల్లి, అవుతాపురం గ్రామాలలో బోనాల పండుగను భక్తి శ్రద్ధతో నిర్వహించారు. మహిళలు బోనాలతో డప్పులతో వెళ్లి ముత్యాలమ్మ, మాంకాలమ్మ , అమ్మవార్లకు బోనం నైవేద్యం చెల్లించారు. గ్రామాలలో ప్రజలందరూ పాడిపంటలతో, సుఖ సంతోషాలతో ప్రజలు చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ



**మరిపెడ ఆగస్ట్ 13 (జనంసాక్షి) :** మరిపెడ మండలకేంద్రంలో ముత్యాలమ్మ అమ్మవారికి బోనాల పండుగను గ్రామస్తులు బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వివిధ కులాల వారు బోనాలను డప్పు వాయిద్యాల మధ్య ఊరేగించారు. అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రతి ఏడాది పండుగ నిర్వహిస్తామని గ్రామపెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మరిపెడ మున్సిపాలిటీ కమిషనర్ ఆధ్వర్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా సిబ్బంది ఏర్పాట్లు చేశారు కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి సమ్మయ్య



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 13 ( జనం సాక్షి ) :** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్ వాస్తవ్యులు చేపూరి గణేష్ – రవళి వివాహం జరిగింది.కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా గ్రామఇంచార్జి భాస్కుల సమ్మయ్య బుధవారం నూతన వధువులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కడియం యువసేన సభ్యులు చేపూరి సురేష్, కొలిపాక అనిల్, చేపూరి అశోక్, దండు రాజు, మట్టవాడ సురేష్ దండు రజినీ కాంత్, రంజిత్, సాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ బహుళ జాతి శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి సోమయ్య



పాలకుర్తి, ఆగస్టు 13 (జనంసాక్షి) క్విట్ ఇండియా స్ఫూర్తితో కార్పొరేట్ బహుళ జాతి శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రాపర్తి సోమయ్య అన్నారు బుధవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధరలు చట్టం చేయాలన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవసాయ రంగంలో మార్పులు తీసుకువచ్చి సంపదను వారికి దోచి పెట్టే విధంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు, పేదల సంపదను దోచుకుంటున్న కార్పొరేట్లను తరిమికొట్టి వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడంతో పాటు గ్రామీణ పేదలను రక్షించుకుందామని వారు పిలుపునిచ్చారు, అంబానీ, అదాని ఆస్తులను మరింత పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు కొనసాగిస్తుందని విమర్శించారు, వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ శక్తులు వస్తే తీవ్ర నష్టం జరుగుతుందని చెప్పారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యం, రాష్ట్ర నాయకులు సోమ అశోక్ బాబు, రైతు సంఘం మండల అధ్యక్షులు బచ్చు శ్రీలత, వేల్పుల సంపత్, నాయిని శ్రీను, గుండె సోమయ్య, ముక్కెర గంగరాజు, కోటేశ్వర్, వేణు, సతీష్, వేల్పుల రవి, బత్తిని లక్ష్మణ్ పాల్గొన్నారు.

## నగరంలో ముంపు నివారణకు ప్రత్యేక చర్యలు

- కమిషనర్ తో కలిసి చింతల్ మైసమ్మ గుడి వద్ద డ్రైన్ పరిశీలన
- రూ.158 కోట్ల తో ముంపు సమస్య కు శాశ్వత పరిష్కారం



**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 13(జనంసాక్షి):** నగరం లో ముంపు నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తెలిపారు. బుధవారం వరంగల్ నగర పరిధి చింతల్ మైసమ్మ గుడి వద్ద డ్రైన్ వాటర్ పనులను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పరిశీలించి సమర్ధవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వరంగల్ నగరం లోని డి కే నగర్, ఏం ఎన్ నగర్, లెనిన్ నగర్, అగర్తల, గిరిప్రసాద్ నగర్ శివ నగర్ ప్రాంతాలు ముంపునకు గురికావడం జరిగిందని అట్టి ప్రాంత వాసుల కోసం ముందస్తుగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారిని సురక్షితం గా ఉంచడం జరిగిందని,ఇట్టి కేంద్రాల్లో వారికి మంచి నీరు, ఆహారం అందజేస్తున్నామని ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలో ఉందని ఇందుకు శాశ్వత పరిష్కారం గా భద్రకాళి బండ్ ప్రాంతం లో రూ.158 కోట్ల వ్యయం తో పనులు పూర్తయితే ఈ పరిస్థితి తలెత్తే అవకాశం ఉండబోదని అట్టి పనులు పురోగతిలో ఉన్నాయని నీరు బయటకు వెళ్లుటకు గేట్ లను ఏర్పాటు చేసినట్లయితే ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. కమిషనర్ మాట్లాడుతూ భారీ వర్షం వల్ల నగర పరిధి లో 30 కి పైగా కాలనీలు సుమారు వెయ్యి కుటుంబాలు ముంపు తీవ్రతను ఎదుర్కొ న్నాయని వారికి పునరావాసం కల్పించడానికి నగరం లో 6 ప్రాంతాల్లో షెల్టర్ హోమ్స్ ఏర్పాటు చేశామని గత రాత్రి నుండి భారీ వర్షాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు లేవని పునరావాస కేంద్రాలలో ఆహారం మంచి నీటితోపాటు బ్లాంకెట్లను కూడా అందజేస్తున్నా మని, ఈ నెల 16 వరకు భారీ వర్ష సూచనలు ఉన్నాయని ఇందుకోసం బల్దియా అధికారులు సిబ్బంది అందుబాటులో ఉన్నారని టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని జవాన్ లతో పాటు ప్రత్యేకం గా మాన్ సూన్ బృందాలు ఫీల్డ్ లో పనిచేస్తున్నాయని అవసరమున్న చోట్ల జెసిబి లతో కచ్చా కాలువల ద్వారా నీటిని తరలిస్తున్నామని తెలిపారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన పొట్లపల్లి శ్రీధర్ రావు

### ఫతేపూర్ వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయాలని వినతి



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 13 (జనం సాక్షి) :** డివిజన్ కేంద్రంలోని జాతీయ రహదారినుండి దేశాయి తండా, పల్లగుట్ట, క్రిష్ణాజిగూడెం, ఫతేపూర్ నుండి గార్లగడ్డవరకు హైబ్రిడ్ అన్యుటి మోడల్ (హెచ్ ఏ ఎం) రోడ్డు పథకం ద్వారా డబుల్ రోడ్డు మంజూరు చేయిం చాలని చిల్పూర్ దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు బుధవారం మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కోరారు.హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు ఆయా గ్రామాల నాయకులతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి,డబుల్ రోడ్డు మంజూరు చేయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు మాట్లాడుతూ పల్లగుట్ట క్రాస్ రోడ్ నుండి మల్లన్న గండి వరకు రోడ్డు బాగా లేనందున వాహనదారులకు రాకపోకలకు ఇబ్బంది జరుగుతుందని, అదేవిధంగా చిల్పూర్ మండలం లోని మల్కాపూర్ తదితర గ్రామా లప్రజలు స్టేషన్ ఘన్పూర్ డివిజన్ కేంద్రానికి రావడాని కి దేశాయి తండా మీదుగా ఇదే రోడ్డువెంబడి రావాల్సి ఉంటుందని అన్నారు.రోడ్డు బాగాలేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.పై పరిస్థితిలను దృష్టిలో ఉంచుకొని హైబ్రిడ్ అన్యుటి మోడల్ (హెచ్ ఏ ఎం) రోడ్డు పథకం కింద దేశాయితండా,పల్లగుట్ట, క్రిష్ణా జిగూడెం, ఫతేపూర్ నుండి గార్లగడ్డవరకు డబల్ రోడ్డు మంజూరు కోసం ఉన్నత అధికారులతో, సంబంధిత మంత్రితో మాట్లాడి రోడ్డును మంజూరు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.